




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఫిబ్రవరి 4, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# భారతరత్నం ఆడ్వాణీ

'కమలం' కురు వృద్ధుడికి అత్యున్నత పురస్కారం

- రాముడి ప్రాణప్రతిష్ఠ జరిగిన 2 వారాలకే..
- 'ఎక్స్'లో ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ
- అనంతరం రాష్ట్రపతి భవన్ నుంచి సమాచారం
- ఒకే ఏడాదిలో ఇద్దరికి భారత రత్న అవార్డు
- నా సిద్ధాంతాలకు దక్కిన గౌరవమిది
- దశాబ్దాల నిస్వార్థసేవకు ప్రతిఫలం లభించింది
- ఈ జీవితం దేశానికి అంకితం
- కుటుంబం, కార్యకర్తలకు నా కృతజ్ఞతలు
- భారత రత్న ప్రకటన తర్వాత ఆడ్వాణీ స్పందన

న్యూఢిల్లీ, వార్తమిర్రర్: రాజకీయ కురువృద్ధుడు.. దేశ రాజకీయాలనే మలుపు తిప్పిన రథ యాత్రికుడు.. ఢిల్లీ పీఠంపై కమలం పువ్వును కూర్చోబెట్టిన యోధుడు.. లాల్‌కృష్ణ ఆడ్వాణీకి కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న' ప్రకటించింది. ఉప ప్రధానిగా పని చేసి.. ప్రధాని రేసులోనూ ముందంజలో ఉండి.. 'మోదీ' ప్రభంజనంలో పక్కకు తప్పుకొన్న ఆయనకు ఇప్పుడు, ఇలా ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. రాముడే నినాదంగా, రామజన్మభూమి సాధనే ధ్యేయంగా రాజకీయ ప్రస్థానం కొనసాగించిన ఆడ్వాణీకి.. అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ జరిగిన రెండు వారాలకే 'భారత రత్న' ప్రకటించడం గమనార్హం! బిహార్ మాజీ ముఖ్యమంత్రి, వెనుకబడిన వర్గాల నాయకుడు కర్పూరీ ఠాకూర్‌కు ఇప్పటికే 'భారత రత్న' ప్రకటించారు. అనూహ్యంగా... ఆడ్వాణీని కూడా ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేస్తూ శనివారం ప్రకటన వెలువడింది. ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఈ ప్రకటన చేశారు. ఆ వెంటనే... రాష్ట్రపతి భవన్ కూడా అధికారికంగా ఈ ప్రకటన చేసింది. 'మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీకి భారత రత్న ప్రదానం చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్ణయించారు' అని అందులో తెలిపారు.



# మధ్యాహ్నం తెలంగాణ కేబినెట్ సమావేశం

- మధ్యాహ్నం 3.30 గంటలకు కేబినెట్ సమావేశం
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం
- అధికారులు అందుబాటులో ఉండాలని సీఎస్ ఆదేశాలు

వార్తమిర్రర్ : మధ్యాహ్నం 3.30 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరగనుంది. సచివాలయంలోని ఆరో ఫ్లోర్ కేబినెట్ మీటింగ్ హాల్‌లో సమావేశం కానున్నారు. కేబినెట్ భేటీ సమయంలో అందరు స్పెషల్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రభుత్వ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు.

## రేవంత్ రెడ్డితో అహ్లువాలియా భేటీ

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రముఖ ఆర్థిక వేత్త, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లువాలియా భేటీ అయ్యారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి కేంద్ర, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, గడిచిన పదేళ్లలో భారీగా పెరిగిన అప్పులు, వాటి ప్రభావం, కాంగ్రెస్ హయాంలో దేశంలో అనుసరించిన ఆర్థిక సంస్కరణలు, వివిధ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.

# చనిపోలేదు.. బతికే ఉన్నా!



2లో

# పారిశ్రామిక భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

కేటాయించిన భూములు వినియోగించకపోతే వెనక్కు తీసుకుంటాం

ఈడీ కేసులు, ఇతరత్రా వ్యవహారాల్లో కోర్టులో ఉన్న భూములపై న్యాయ నిపుణులతో చర్చ


టీఎస్ఐఐసీ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

2లో



# సమన్లకు స్పందించట్లేదు!

కేజ్రీవాల్‌పై ఢిల్లీ కోర్టులో ఈడీ ఫిర్యాదు



# చందమామ... చిక్కిపోతున్నాడు!


- ఇప్పటికే 150 అడుగులు తగ్గిపోయిన చుట్టుకొలత
- ఎండిన ద్రాక్షపై వచ్చినట్లు చంద్రుడిపై ముడతలు
- జాబిల్లి అంతర్భాగంలో శీతలీకరణ ప్రక్రియతోనే...



2లో

# షర్మిలకు అండగా నిలబడతాం: రాహుల్

- మహిళలను కించపరచడం అమానుషం
- ఇలాంటి పిరికిపంద చర్యలతో
- కాంగ్రెస్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు
- ప్రజా మద్దతు చూసి వణుకు: వేణుగోపాల్
- ఓటమిని ఎదుర్కోలేని పిరికివాళ్లే
- క్రూరత్వాన్ని ఆశ్రయిస్తారు!
- సీఎం జగన్‌పై షర్మిల పరోక్ష వ్యాఖ్యలు



అమరావతి వార్తమిర్రర్: పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వివేకా కుమార్తె సునీతారెడ్డిపై వైసీపీ మూక సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. వీరిద్దరికీ పార్టీ మొత్తం అండగా ఉంటుందని ప్రకటించింది. మహిళలను కించపరచడం అమానుషమని, ఇది పశు ప్రవర్తనేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు.

# హామీలు నెరవేర్చకుంటే ప్రజాఉద్యమమే

## రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరిక

- కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలు సంతోషంగా లేరు
- రైతు రుణమాఫీ అని ప్రకటించినా ఇంతవరకు అమలు కాలేదు
- తగినన్ని బస్సుల్లేకుండా మహిళలకు ఉచిత ప్రయాణం సరికాదు
- ఆటోడ్రైవర్లకు నెలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించాలి
- కూకట్‌పల్లి, మేడ్చల్-మల్కాజిగిరి బీఆర్ఎస్ నేతలతో సమావేశం



కూకట్‌పల్లి వార్తమిర్రర్: మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను నెరవేర్చకుండా పాలన సాగిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ హామీల అమలు కోసం తాము 100 రోజులపాటు వేచి చూస్తామని, అప్పటికీ హామీలను నెరవేర్చకపోతే ప్రజాఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# రెండవరోజు కొనసాగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

## సంఘీభావం తెలిపిన కుక్కల నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 03 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ భూములను అధికారులు సమగ్ర సర్వే ప్రకారం పరిరక్షించాలని కోరుతూ చౌటుప్పల్ మండల విలేకరులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. రెండవ రోజు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు కాంగ్రెస్ నాయకులు కుక్కల నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ జర్నలిస్టులకు శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 113,114, సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమిలో కొంతమంది భూ కబ్జాదారులు కబ్జాచేశారని, నిరుపేద జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాల నుండి జర్నలిజం నమ్ముకుని పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆ భూమిలో ఇళ్ల స్థలాలను కేటాయించాలని వారు కోరారు. అనంతరం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు మాట్లాడుతూ ... ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చౌటుప్పల్లో గొర్రెల షెడ్డు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా పాత్రికేయులు ప్రభుత్వ భూమిలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలూ కేటాయిస్తానని తెలియజేయడంతో విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. అయిన మరుసటి రోజు కొంతమంది భూ కబ్జాదారులు 113 సర్వే నెంబర్లో అధికారులు నాటిన హద్దురాళ్ళను కూల్చివేసి కూల్చివేశారని తెలిపారు. ఎంతోకాలంగా జర్నలిజాన్ని నమ్ముకొని సేవ చేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఒడిదుడుగులను ఎదుర్కొంటూ మీడియా రంగంలో పనిచేస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేని గుర్తు చేశారు. ఈ వృత్తి మీదనే ఇష్టంతో ఎంతోమంది సామాజిక సేవలో భాగంగా ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి నిరుపేదలైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ వ్యతిరేకమైన కార్యక్రమం కాదని, జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా చేస్తున్నామని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జర్నలిస్టులకు అనుకూలంగా ఉన్నప్పటికీ స్థానిక అధికారులు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని విలేకరులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి న్యాయం చేస్తారని ఆయనపై మాకు పూర్తివిశ్వాసం ఉన్నదని తెలిపారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రసాని సతీష్ (సూర్య), పిసాటి నాగరాజు రెడ్డి (ఆంధ్రజ్యోతి), సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (వార్త), తంబరేణి రవీందర్ (సాక్షి), బోదుల నరేష్( న్యూస్ 360), తూర్పునూరు సాయిల్ గౌడ్ (బిఆర్ కె), తిరుమలగిరి వెంకటేశ్వర్లు (న్యూస్ ఇండియా), కొండమడుగు శ్రవణ్ కుమార్ (సమర శంఖం), శ్యామల లింగస్వామి (నగర నిజం), పల్లపు కృష్ణ (నినాదం), కత్తుల రవి (మెట్రో ఉదయం),ఆరుట్ల లింగస్వామి (వార్త మిర్రర్), బొమ్మ మల్లేష్ (ప్రజా జ్యోతి), ఉదరి శంకర్( క్రైమ్ మిర్రర్), వరికుప్పల తోనేశ్వర్ (ప్రజా జాగృతి) కూచిమల్ల భగవంతు (నిజం చెపుతాం) కరంటోతు లింగ నాయక్ (నవతెలంగాణ) మంచి కంటి రమేష్ గుప్త (సత్య న్యూస్) పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.32 లక్షల సైకిల్ - ఎందుకింత రేటు?

ఒక సాధారణ సైకిల్ ధర ఎంత ఉంటుంది? మహా అయితే ఓ 20,000 రూపాయలు ఉండొచ్చు. కానీ ఇక్కడ కనిపించే సైకిల్ ధర మాత్రం ఏకంగా రూ. 32 లక్షలు. సైకిల్ ఏంటి? రూ. 32 లక్షలు ఏంటి? అని చాలామంది ఒక్కసారిగా షాకవొచ్చు! అయితే మరిన్ని వివరాల కోసం ఇక్కడ చూసెయ్యండి. ప్రపంచ మార్కెట్లో అత్యంత ఖరీదైన కార్లను తయారు చేసే 'బుగాటీ' కంపెనీ 'పీజీ ఎక్స్' తయారు చేసింది. ఇది చూడటానికి సాధారణ సైకిల్ మాదిరిగా అనిపించినప్పటికీ ఇది చాలా ప్రత్యేకమైంది. ఎందుకంటే ఇది బుగాటీ చిరోన్ కారు నుంచి ప్రేరణ పొంది ఖరీదైన మెటీరియల్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి తయారైంది. 2017 జెనీవా ఇంటర్నేషనల్ మోటార్ షోలో కనిపించిన ఈ పీజీ ఎక్స్ బుగాటీ కేవలం 667 యూనిట్లకు మాత్రమే పరిమితం. దీని ధర రూ. 39000 డాలర్లు (భారతీయ కరెన్సీ ప్రకారం రూ. 32 లక్షల కంటే ఎక్కువ). ఈ సైకిల్ తయారీలో అగ్రశ్రేణి స్పోర్ట్స్ ఆటోమొబైల్స్, నాసా, ఏరోనాటిక్ దిగ్గజాలలో ఉపయోగించే హై-ఎండ్ మెటీరియల్స్ ఉపయోగించారు. ఈ సైకిల్‌ను 95 శాతం అధిక శక్తి కలిగిన కార్బన్ ఫైబర్‌తో తయారు చేశారు, కాబట్టి ఇది ఐదు కిలోల కంటే తక్కువ బరువును కలిగి ఉంది. ప్రపంచంలో అత్యంత ఖరీదైన, తక్కువ బరువున్న సైకిల్ బహుశా ఇదే అయి ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఒక సీటు కలిగిన ఈ సైకిల్ సింగిల్ వీల్ బ్రేక్ మాత్రమే కలిగి ఉంటుంది. పీజీ బుగాటీ సైకిల్



కార్బన్ ఫ్రేమ్‌ను ఫార్ములా వన్ కార్లను తయారు చేసే అదే కార్మికులు తయారు చేశారు. ఈ కారణంగానే దీని ధర చాలా ఎక్కువ.

# ప్రముఖ బ్యాంకును అమ్మనున్న కేంద్రం..!

కేంద్రం కొన్ని ప్రభుత్వసంస్థల నుంచి చాలా కాలంగా పెట్టుబడులను ఉపసంహరిస్తోంది. వ్యూహాత్మక విక్రయాల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటోందని పలుమార్లు చెప్పింది. తాజాగా ప్రముఖ బ్యాంకులోని ప్రభుత్వ వాటాను విక్రయించేందుకు సన్నద్ధం జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో ఐడీబీఐ బ్యాంక్‌లోని తమ వాటాను ఉపసంహరించుకుంటా మని పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) కార్యదర్శి తుహిన్ కాంత పాండే అన్నారు. పీటీఐ టీవీకి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పాండే మాట్లాడారు. ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఈ క్రమంలోనే రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఐడీబీఐ వ్యూహాత్మక విక్రయం పూర్తవుతుందన్న ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నుంచి భద్రతాపరమైన అనుమతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి వ్యవస్థీకృత ఆమోదం లభిస్తే.. బ్యాంక్‌ను కొనేందుకు ఆసక్తి ఉన్నవారిని బిడ్ల ద్వారా ఆహ్వానిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఐడీబీఐ బ్యాంక్‌లో పరోక్షంగా, ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వానికి సుమారు 95 శాతం వాటా ఉంది. కేంద్ర ప్రభుత్వానికి 45 శాతం వాటా ఉండగా, ప్రభుత్వ రంగ బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)కు 49.24 శాతం వాటా ఉంది. ఈ రెండు వాటాల్లో కలిపి మొత్తంగా దాదాపు 61 శాతం అమ్మేయాలని కేంద్రం యోచిస్తోంది. ఇక 2022 అక్టోబర్‌లోనే బిడ్లను ఆహ్వానించగా, 2023 జనవరిలో కొంటామని కొందరు ఆసక్తికనబరిచినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, వచ్చే నెలాఖర్లోగా ఖజానాకు రూ.17,500 కోట్ల నిధులు అవసరం కానున్నాయి. సవరించిన అంచనాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్ఈ)ల్లో పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల నగదీకరణతో రూ.30,000 కోట్లను ఖజానాకు తరలించాల్సి ఉంది. ఇదిలా ఉండగా, ఐడీబీఐ బ్యాంకులో వాటా కొనుగోలు చేయాలనుకునే బిడ్డర్లకు కనీసం




రూ.22,500 కోట్ల కనీస నికర సంపద, గత ఐదేళ్లలో కనీసం మూడేళ్లలో నికర లాభాలు ఉండాలనే నియమాలు ఉన్నాయి. ఒకవేళ బిడ్డర్లు కన్సార్టియంగా ఏర్పడితే.. గరిష్ఠంగా నలుగురు మాత్రమే ఉండాలని 'దీపం' షరతు విధించింది. డీల్ కుదిరితే బిడ్డర్లు కనీసం 40 శాతం వాటాలను ఐదేళ్ల వరకు తమ వద్దే అట్టిపెట్టుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

# ఎలక్ట్రిక్.. ఇక ఫుల్‌చార్జ్!

## తయారీ, చార్జింగ్ ఇన్‌ఫ్రాపై కసరత్తు



న్యూఢిల్లీ: చార్జింగ్, తయారీ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. రవాణా కోసం ఉపయోగించే సీఎన్‌జీలోనూ, పైపుల ద్వారా సరఫరా చేసే సహజ వాయువులోను కంప్రెస్డ్ బయోగ్యాస్‌ను కలపడం తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. మరోవైపు మధ్యంతర బడ్జెట్‌లో చర్యలను స్వాగతించిన క్వాంటమ్ ఎనర్జీ ఎండీ సి. చక్రవర్తి .. కొన్ని ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదని పేర్కొన్నారు. 2024 మార్చితో ముగిసిపోనున్న ఫేమ్ 2 సబ్సిడీ ప్రోగ్రామ్‌ను పొడిగిస్తారని ఆశలు నెలకొన్నప్పటికీ ఆ దిశగా ప్రతిపాదనలు లేవని ఆయన తెలిపారు. గడువు పొడిగించి ఉంటే ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమకు గట్టి మద్దతు లభించి ఉండేదన్నారు. అలాగే లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్‌లు, సెల్స్‌పై జీఎస్‌టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించి ఉంటే ఈవీల ధరలు మరింత అందుబాటు స్థాయిలోకి వచ్చేందుకు ఆస్కారం లభించేదని చక్రవర్తి తెలిపారు. సోలార్ రూఫ్‌టాప్ స్కీములు.. స్వచ్ఛ విద్యుత్ లక్ష్యాల సాధనకు తోడ్పడగలవని సీఫండ్ సహ వ్యవస్థాపకుడు మయూరేష్ రౌత్ తెలిపారు. మరోవైపు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఫేమ్ స్కీముకు కేటాయింపులను బడ్జెట్‌లో కేంద్రం రూ. 2,671 కోట్లుగా ప్రతిపాదించారు. 2023%--%24 ఆర్థిక సంవత్సరానికి గాను సవరించిన అంచనాల (రూ. 4,807 కోట్లు) కన్నా ఇది 44 శాతం తక్కువ. ప్రస్తుతమున్న ఫేమ్ 2 ప్లాన్‌ను మరోసారి పొడిగిస్తారా లేదా అనే దానిపై స్పష్టత లేని పరిస్థితుల్లో ఇది ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఆటోమొబైల్‌కు పీఎల్ఐ బూస్ట్ ..**

వాహన పరిశ్రమకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ) స్కీము కింద బడ్జెట్‌లో కేటాయింపులను కేంద్రం ఏకంగా 7 రెట్లు పెంచి రూ. 3,500 కోట్లుగా ప్రతిపాదించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనా ప్రకారం ఇది రూ. 484 కోట్లు. కాగా, అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్, బ్యాటరీ స్టోరేజీకి కేటాయింపులను రూ. 12 కోట్ల నుంచి రూ. 250 కోట్లకు పెంచారు.

**ఈవీల షేర్లు అప్ ..**

బడ్జెట్‌లో సానుకూల ప్రతిపాదనల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాల సంస్థల షేర్లు పెరిగాయి. బీఎస్ఈలో జేబీఎం ఆటో 2.48 శాతం పెరిగి రూ. 1,963 వద్ద, గ్రీవ్స్ కాటన్ సుమారు 1 శాతం పెరిగి రూ. 165 వద్ద ముగిశాయి. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ మాత్రం లాభాల స్వీకరణతో 0.69 శాతం క్షీణించి రూ. 1,729 వద్ద ముగిసింది. అయితే, ఒక దశలో 6 శాతం ఎగిసి 52 వారాల గరిష్టమైన రూ. 1,849 స్థాయిని తాకింది.





## ఓల్డ్ పాశ్ కాలనీలో డ్రైనేజి పునర్ నిర్మాణం

### పనులను ప్రారంభించిన కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ లోని ఓల్డ్ పాశ్ కాలనీలో డ్రైనేజి పునర్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఓల్డ్ పాశ్ కాలనీలో చాలా ఏళ్ల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ పాడై చాలా ఇబ్బందికరంగా మారాయి. దీనితో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రా రెడ్డి సహకారంతో కొత్తగా భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ కొరకు మున్సిపల్ నిధుల నుండి చాలా రోజుల క్రితమే 5లక్షల నిధులను సాంక్షన్ చేశారు. భూగర్భ డ్రైనేజి పైప్లైన్ పనులకు ఈరోజు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ , కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, పాశ్ కాలనీ స్థానికులు మహమ్మద్ అలీ, నరసింహ, శ్రీకాంత్ సాగర్, మురళి ముదిరాజ్ , బషీరాబి శాయిరా, పర్వీనాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కి స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు.



## గిరిజన మోర్చా, దళిత మోర్చా అధ్యక్షులను సత్కరించిన బిజెపి నేత కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్, వార్త మిర్రర్ : బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన డా. కళ్యాణ్ ను, రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ లను రాష్ట్ర బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ విండో చైర్మన్ శ్రీ కొలన్ శంకర్ రెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతలను స్వీకరించిన ఇద్దరికీ పూల బోకె లను , శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి నేతలు ఎ మహేష్, కే సురేందర్ , కె భాస్కర్ , జాగన్, కుమార్ మోతీలాల్, హరి, వేణు తదితరులు పాల్గొన్నారు.



## సామలను అభినందించిన శంకర్‌రెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : బాలపూర్ గ్రా లోని ఆర్ సీ ఐ రోడ్ ఎస్విఆర్ గార్డన్ ఆవరణలో శ్రీ శ్రీ అభయ ఆంజనేయ దేవాలయాన్ని నిర్మించిన సరూర్ నగర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు సామల రంగారెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అభినందించారు. శ్రీ శ్రీ అభయ ఆంజనేయ దేవాలయాన్ని నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం గా చేసిన శ్రీ సామల రంగారెడ్డిని ఆయన శాలువాతో సన్మానించారు.



## తిరుమలగిరి పల్లవి మోడల్ స్కూల్లో ఘనంగా స్నాతకోత్సవం వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 3 .. గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థి జీవితంలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్న సంప్రదాయం. ఇది వారి విద్యా ప్రయాణ ముగింపుకు ప్రతీక. తిరుమలగిరిలోని పల్లవి మోడల్ స్కూల్లో మొదటి కిండర్ గార్డెన్ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. స్కూల్ అకాడమిక్ కో–ఆర్డినేటర్ నీలవేణి స్వాగతోపన్యాసం, ప్రముఖులచే జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుక ప్రారంభమైంది. చిన్న పిల్లల నృత్య ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. గ్రాడ్యుయేషన్ డ్రెస్ చేతిలో కుచ్చులు పట్టుకుని విద్యార్థులందరూ ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పూనమ్ ను ఎంతగానో ఆకట్టుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మీసాగర్, ఉపాధ్యాయులందరూ కార్యక్రమంలో పాల్గొన్ని విద్యార్థులను మోటివేట్ చేశారు. ఈ సందర్భంగా క్లాస్ టీచర్ హీరా, మారియా మాట్లాడుతూ.. పిల్లలు తమతో గడిపిన సమయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ సానుకూల ఫ్రేమ్ వర్క్ విజయ శిఖరాలను అందుకోవాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆశించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సాగర్ అందరికి స్వాగతం పలుకుతూ విద్యార్థులు సాధించిన విజయాలను, సంస్థకు వారు తెచ్చిన ప్రశంసలను ప్రేక్షకులతో పంచుకున్నారు. పాఠశాల విద్య ప్రాముఖ్యతను, వారి జీవితంలో ముందుకు సాగవలసిన విలువలను ఆమె నొక్కిచెప్పారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు, వారి కెరీర్లో రాణించడానికి తగిన నైపుణ్యాలు, జ్ఞానంతో తమను తాము సిద్ధం చేసుకోవాలని ఆమె విద్యార్థులను తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పూనమ్ సింఘాల్ మాట్లాడుతూ.. పెద్దగా కలలు కనండి, అనుకున్నది సాధించండని తెలిపారు. ఈ వేడుక విజయవంతం అవ్వడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు చేసి కృషిని స్కూల్ ప్రిన్సిపాల్ అభినందించారు.



## సర్పంచ్,పాలకవర్గ సభ్యులకు సన్మానం

యాదగిరిగుట్ట, వార్త మిర్రర్ :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల రాళ్ల జనగాం గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం పూర్తి కావడంతో శనివారం వారిని ఘనంగా సన్మానించి స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ తుమ్మల మహేందర్, వార్డు సభ్యులు పాండురాజు కమలాకర్, తుమ్మల గణేష్, కన్నమైన మమత,బాలరాజు అండమ్మ, భాగ్యలక్ష్మి లను ఘనంగా సంబంధించిన స్పెషల్ ఆఫీసర్ డి. బికు నాయక్, గ్రామ సెక్రెటరీ రామచందర్, గ్రామపంచాయతీ సిబ్బంది గోవర్ధన్ మహేష్, రాములు, రవి, స్కూల్ హెడ్మాస్టర్ ఎం కృష్ణవేణి, అంగన్వాడి టీచర్, బి ఎల్ ఓ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ శ్రీరామ్ వెంకటేష్ కు ప్రతిష్టాత్మక అవార్డు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 3... ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీరాం వెంకటేశ్ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. కన్యాకుమారిలోని మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో జరిగిన ఐఎస్ఎస్ఇ నేషనల్ కాన్ఫరెన్స్ ఐఎన్‌ఎసి–06లో ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఐఎస్ఎస్ఈ) ఫెలోషిప్ మెంబర్ షిప్ అవార్డు–2023ను అందుకున్నారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో సంకలిత తయారీ, త్రీడీ ప్రింటింగ్ కేంద్రం ఏర్పాటు, పరిశోధనల్లో ఆయన చేసిన సేవలకు గాను ఈ అవార్డు దక్కింది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇస్రో మాజీ ఛైర్మన్ ఎఎస్ కిరణ్ కుమార్ సమక్షంలో అవార్డు ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఐఎస్ టి ఛాన్సలర్ డాక్టర్ బిఎన్ సురేష్, ఐఎస్ఎస్ఈ అధ్యక్షుడు డా. వి. నారాయణన్, నేషనల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఐఎస్ఎస్ఈ అనేది సైన్స్, ఇంజనీరింగ్‌లో సిస్టమ్స్ ఇంజనీరింగ్ విధానాన్ని ప్రోత్సహించడానికి ఇంటర్ డిసిప్లినరీ సహకారం కోసం ఏర్పాటు చేసిన ఓ ప్రొఫెషనల్ బాడీ. సిస్టమ్స్ కాన్సెప్ట్‌ను ప్రోత్సహించడానికి విద్యా, వ్యాపార మరియు ఆర్ అండ్ డి సంస్థల నుండి నిపుణులు, పరిశోధకులు, అభ్యాసకులను ఒక్కచోటకు చేరుస్తోంది. ఇందులో భాగంగానే ఐఎస్ఎస్ ఇ 'ఫెలో మెంబర్‌షిప్'ను ఏర్పాటు చేసింది, ఇది సిస్టమ్స్ ఇంజనీరింగ్, మరియు సమాజ పురోగమనం కోసం విశేష కృషి చేసిన ప్రముఖులకు ఇస్తారు.



## ఆకట్టుకున్న రెడ్ కలర్ డే వేడుకలు

నడిగూడెం, ఫిబ్రవరి,03, వార్త మిర్రర్ మండల కేంద్రం లో శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన రెడ్ కలర్ డే వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అందరూ రెడ్ కలర్ డ్రెస్సులు వేసుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి సులోచన మాట్లాడుతూ విద్యార్థుల్లో రంగుల పై అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రెడ్ కలర్ ఉపయోగించే సందర్భం,ట్రాఫిక్ లో రెడ్ కలర్ దేనిని సూచిస్తుందో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమ్య, లక్ష్మి, వైదేహి,హనీఫా, మల్లిక,భాగ్యలక్ష్మి,ఉష పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు మహబూబ్నగర్ పార్లమెంటు స్థానాన్ని బీసీ అభ్యర్థులకు కేటాయించాలి

### మహాత్మా జ్యోతిరావు పూలే బాబా సాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

### పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో మనం పోరాటం చేయాలి



మహబూబ్నగర్,వార్త మిర్రర్:రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్నగర్ పార్లమెంటు స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు కేటాయించాలని బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ధోబీ రిజర్వేషన్ సంఘ్ ఆలిండియా కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు పార్లమెంట్ సెగ్మెంట్లో అత్యధికంగా బీసీలు ఉన్నారని అత్యధికంగా బీసీలు ఉన్నప్పటికీ అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ప్రలోభ పెట్టి ఓటర్లగానే భావిస్తున్నారు తప్ప ఒక నాయకునిగా భావించడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ దఫా అన్ని రాజకీయ పార్టీలు బీసీల కేటాయించాలి. కేటాయించని సందర్భంలో అన్ని బీసీ సంఘాల తరఫున బీసీ నాయకున్ని ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టి. మా గళాన్ని వినిపించి బీసీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు బీసీలను అనగా తొక్కే ప్రయత్నం చేస్తున్నారని. ఇప్పటికైనా బీసీలలో మార్పు రావాలని బిసి సంఘాలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కానీ బీజేపీ కానీ బీసీ అభ్యర్థికి సీటు కేటాయించినట్లయితే బీసీ అభ్యర్థిని గెలిపిస్తామని. బీసీలను కాదని వేరే వారికి టికెట్ కేటాయిస్తే. మీ పార్టీ మనుగడ లేకుండా చేస్తామని హెచ్చరించారు. బీసీ అభ్యర్థిని ప్రకటించిన పార్టీకి అత్యధిక మెజార్టీ ఇచ్చి బీసీ అభ్యర్థిని గెలిపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంటు ఏర్పాటు అయి 13 సార్లు ఎన్నికలు జరిగితే కేవలం మూడుసార్లు మాత్రమే బీసీ అభ్యర్థులకు టికెట్ కేటాయించి గెలిపించారు. మిగతా పదిసార్లు మాత్రం అగ్రకులస్తులైన వారికి సీటు కేటాయించడం జరిగింది. ఇప్పటికైనా బీసీ కులాలలో మార్పు చెందాలి .ఏ పార్టీ బీసీ కి సీటు కేటాయిస్తే ఆ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఇప్పటికైనా బీసీ కులాల్లో బీసీ సంఘాలలో బీసీ జనాభాలో మార్పు రావాలని విజ్ఞప్తి చేశారు 13 సార్లు ఎన్నికలు జరిగితే కనీసం మూడుసార్లు మాత్రమే బీసీ అభ్యర్థి నిలబెట్టిన ఘనత ఈ రాజకీయ పార్టీలది. పది సార్లు అగ్రకులస్తులకు టికెట్ కేటాయించి నిలబెట్టి గెలిపించారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలతో పాటు బీసీ జనాభాలో కూడా మార్పు వచ్చినట్లయితేనే బిసి మను కూడా కొనసాగుతుంది. లేనిపక్షంలో బీసీలు మరింత అనగదొక్కపడతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంటు సెగ్మెంట్లో 7 నియోజకవర్గాలు ఉన్నప్పటికీ కేవలం ఇద్దరికీ మాత్రమే ఎమ్మెల్యే అభ్యర్థులుగా సీట్లు కేటాయించారు. అత్యధికంగా జనాభా ఉన్న బీసీలు ఎటువైపు. ఇప్పటికైనా బీసీలలో మార్పు చెందినట్లయితేనే మన రాజకీయ మనుగడ గాని బీసీ వాదం కానీ బయటకు వచ్చినప్పుడు మాత్రమే మనల్ని అన్ని రాజకీయ పార్టీలు గుర్తిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంకా బీసీలు ఓటర్లుగానేనా. లీడర్లు అయ్యే అవకాశం ఉన్నప్పటికీ మనలో మనకు కొట్లాటలు పెట్టి కులాల పరంగా విభజించి రాజ్యాధికారం మాత్రం వాళ్ళు పొందుతున్నారు. బానిసత్వం మాత్రం మనకు ఇస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహనీయులైనటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే. బాబాసాహెబ్ అంబేద్కర్ ని మరింత మంది బీసీ నాయకులని ఆదర్శంగా తీసుకొని మనం పోరాడినప్పుడే రాజ్యాధికారం మన చేతికి వస్తుంది. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో మనం పోరాటం చేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జలనీల నాగన్న,రాంపూర్ భీమయ్య, కేతూరి శివన్న,ఆర్ సత్యం, బాల్చందర్,సత్యం, కల్వకోలు యాదగిరి,ఏ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోషలిజాన్ని సజీవంగా ఉంచడానికి సీపీఐ కృషి

### తెలంగాణా సాయుధ పోరాటంలో సీపీఐ కీలక పాత్ర

### సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్

### జగిత్యాలలో సిపిఐ సభ్యత్వ నమోదు ప్రారంభం



వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 3: జగిత్యాల ప్రతినిధి :సోషలిజాన్ని సజీవంగా ఉంచడానికి సీపీఐ నిరంతరం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి వెన్న సురేష్ అన్నారుజగిత్యాల జిల్లా వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా అందులో భాగంగానే జగిత్యాల జిల్లా కార్యాలయంలో శనివారం జగిత్యాల పట్టణ సభ్యత్వ నమోదు కార్యక్రమన్నీ సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్మాట్లాడుతూ సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రమజీవులైన కార్మికులు రైతు కూలీలు చిన్న, సన్నకారు రైతులు, అసంఘటిత రంగ కార్మికులు బీసీ ఎస్సీ ఎస్టీలు యువకులు విద్యార్థులు మహిళలు మేధావులు బుద్ధి జీవులు వినియోగించుకోవాలన్నారు 1925లో పార్టీ ఆవిర్భవించి భారత స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని సంపూర్ణ స్వరాజ్యమనే నినాదంతో ముందుకు వెళుతున్న సందర్భంలో ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని స్వతంత్రాన్ని సాధించుకునేంతవరకు అలుపెరుగని పోరాటం చేసిందని తెలిపారు అలాగే తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన పార్టీగా సిపిఐ చరిత్రలో నిలిచిందన్నారు ఈ దేశంలో భూ సంస్కరణలో ముఖ్యపాత్ర వహించిందని అలాగే శ్రామిక వర్గ పార్టీగా శ్రమజీవుల పక్షాన నిలిచి అనేక చట్టాలను రూపొందించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చిందని అలాగే ఉపాధి హామీ లాంటి చట్టాలు రూపొందించడంలో పార్టీ ఎంతో శ్రమించిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు జాతీయ పార్టీగా ముందుగా నిర్ణయం తీసుకుంది సిపిఐ పార్టీ అని సురేష్ గుర్తుచేశారు. ఈ దేశంలో బిజెపి హిందుత్వ పేరుతో హిందూ ధర్మాన్ని సర్వనాశనం చేసే కుట్రలను పసిగట్టిన సిపిఐ పార్టీ వ్యతిరేకంగా హిందూ ధర్మంలోని లౌకికత్వాన్ని కాపాడే విధంగా అన్ని లౌకిక పార్టీలతో కలుపుకొని ముందుకు వెళు తుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు హిందుత్వ%శీ%కు హిందూ ధర్మానికి మధ్య తేడాను ప్రజలు గమనించాలని సిపిఐ పార్టీ ప్రజలను పదేపదే కోరుతుందని వివరించారు ఇది నచ్చని బిజెపి హిందుత్వవాదులు సిపిఐ హిందూ ధర్మానికి వ్యతిరేక పార్టీ అని విమర్శించడం వల్ల హిందూ ధర్మాన్ని రోజువారి తమ నిత్యజీవితంలో ప్రాక్టీస్ చేసే కొంతమంది తప్పుగా అర్థం చేసుకుంటున్నారని ప్రజలు హిందుత్వానికి హిందూ ధర్మానికి మధ్య తేడాను గుర్తించాలన్నారు హిందుత్వ అంటే ఒకే దేవుడు,మ ఒకే భాష అని హిందూ ధర్మం అంటే అనేక సంస్కృతులు విభిన్న దైవ విశ్వాసాలతో కూడిన సెక్యులర్ మత ధర్మమని ప్రజలు గ్రహించాలని ఇదే భారత కమ్యూనిస్టు పార్టీ కోరుతుందని అన్నారు సీపీఐ లో సభ్యత్వం తీసుకోవడం ద్వారా అంతరాలు లేని మానవీయ సమాజాన్ని కోరుకోవడమే అవుతుందని చెబుతూ ఇలాంటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కోరు కంటి శ్రీనివాస్ శ్రీ గాద దేవదాసు వెన్న మహేష్ పోలోజు గణేష్ అక్క పెల్లి గంగాధర్ మదుపు సురేందర్ కోరుకుంటే జలంధర్ నాగసముద్రపు శివకుమార్ పాల్గొన్నారు

# రాష్ట్ర సచివాలయానికి చేరిన బుగ్గారం పంచాయతీ

### విచారణ నివేదికలు పంపిన విజిలెన్స్ అధికారులు

### స హ చట్టం దరఖాస్తులతో బహిర్గతం



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లాప్రతినిధి : ఫిబ్రవరి 3:జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం ఇతర అవినీతి అక్రమాల చిట్టా తెలంగాణ రాష్ట్ర సెక్రటరియేట్ కు చేరిందివిజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పిర్యాదు దారుడైన చుక్క గంగారెడ్డి కి రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపిన లేఖ శనివారం అందింది ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు బుగ్గారం జి.పి నిధుల దుర్వినియోగం ఇతర అవినీతి అక్రమాల పై గంగారెడ్డి చేసిన పిర్యాదులతో విచారణ చేపట్టి నివేదికలు తయారు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెక్రటరియెట్ కు పంపించామని ఆ లేఖలో విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పేర్కొన్నారుహైదరాబాద్ లోని విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు2022 నవంబర్ 15న చుక్క గంగారెడ్డి రెండు వేర్వేరు పిర్యాదులు చేషారు. ఆ తర్వాత మరోసారి కూడా పిర్యాదులు చేశారు అట్టి పిర్యాదులపై చేపట్టిన చర్యల వివరాలు తెలుపాలని సమాచార హక్కు చట్టం 2005 ననుసరించి చుక్క గంగారెడ్డి పలు దరఖాస్తులు అప్పీల్లు కూడా చేశారు అట్టి స హమ చట్టం దరఖాస్తులు అప్పీళ్లకు స్పందించిన విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ కార్యాలయ అప్పిలేట్ అధికారి 2024 జనవరి 24వ తేదీతో ఓ లేఖ జారీ చేస్తూ చుక్క గంగారెడ్డి కి ఇట్టి సమాచారం రిజిష్టర్ పోస్ట్ ద్వారా చేరవేశారుభారత దేశ ప్రజలకు వజ్రాయుధం లాంటి సమాచార హక్కు చట్టంతో దరఖాస్తులు, అప్పీల్లు చేయడం వల్లనే ఈ విషయం బయటికి వచ్చినట్లు పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి వివరించారు ఈ విలేఖరుల సమావేశంలో బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి పెద్దనవేని రాజేందర్ ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్ కోర్ కమిటి చైర్మన్ చుక్క గంగారెడ్డి వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్ పెద్దనవేని శంకర్ జాబు లచ్చయ్య ఎర్రం దుబ్బయ్య ఏలేశ్వరం గౌరి శంకర్ నగునూరి లింగన్న పాల్గొన్నారు



## పృథ్వి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

వార్త మిర్రర్ ఫిబ్రవరి 3యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన నివాసంలో శనివారం రోజున పృథ్వి తెలుగు దినపత్రిక,2024 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా తెలుగు దినపత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా పనిచేస్తాయని సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని ప్రజలని చైతన్యవంతుల్ని చేసి సమస్యలను వెలికి తీసి వాటిని పరిష్కారం చేసే దిశగా తెలుగు దినపత్రికలు ముందుకు సాగాలని అన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసే విధంగా పత్రికలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అలాగే పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసి ప్రజల మన్నలను పొందుతాయని నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికలు ఉండడం వలన ప్రజలు చైతన్యవంతులు అయి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ప్రజా పరిషత్ చైర్మన్ నూతి రమేష్ రాజు, పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు బత్తిని సహదేవ్ గౌడ్ గంగాపురం సతీష్ గౌడ్ మెడికల్ షాప్ భాస్కర్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రావుప్ ఎమ్మె లింగస్వామి బత్తిని సత్యనారాయణ కొండూరు సాయి పృథ్విదినపత్రిక భువనగిరి నియోజకవర్గం రిపోర్టర్ పోలేపాక బిక్షపతి పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 03:ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని శనివారం మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ –ఏ– ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాష ఎమ్మెల్యే సంజయ్ కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో ఉర్దూ మీడియం పాఠశాల, షాదిఖానా, వెల్లుల్ల రోడ్ లోని ఖబ్రస్థన్, వెంకట్రావుపేట్ లోని ఈద్గా, పట్టణంలోని మసీదులలో అభివృద్ధి పనులు చేపట్టాలని, ముస్లిం మైనార్టీల ఆర్థిక అభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో కమిటీ సభ్యులు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడతామని, ముస్లింల ఆర్థిక అభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు అందజేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ –ఏ– ఇస్లామియా షేక్ సాదక్, సాజిద్, జావిద్ నయుం, అజార్, అఫ్రోజ్ రహూఫ్ అలీమ్, యూసుఫ్, తోఫిక్, వాజిద్, మసూద్ అలీ, లాలా,మజీద్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ లను పంపిణీ చేసిన సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ రత్నం, టిటిఐ బేగంపేట్ ఏసీపీ శంకర్ రాజు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 3 జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట ఏసీపీ శంకర్ రాజు, సిబ్బంధి అద్వర్యంలో ఖైరతాబాద్ లోని నిర్మల హైస్కూల్ విద్యార్థులకు మరియు వారి సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు,నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏసిపి ఎన్. బి రత్న%శీ% పాల్గొని ఏసీపీ శంకర్ రాజు తో కలిసి వాహనదారులకు హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి రత్నం మాట్లాడుతూ ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్ , రాంగ్ రూట్ , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారు అని అన్నారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం బేగంపేట్ టీటీఐ ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడే ఆయుధ%శీ% అన్నారు. సెల్ ఫోన్ పగలకుండ స్క్రీన్ గార్డ్, పౌచ్ లు వేయిస్తాం కానీ బైక్ నడిపేటప్పుడు మాత్రం తలా పగలకుండ హెల్మెట్ ధరించం అన్నారు. సెల్ ఫోన్ కు వున్నా విలువ కూడా మన తలకు లేదా అని అన్నారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే జీవిత భీమా క్లెయిమ్ కాదు. 2023 నాటికి హైదరాబాద్లో దాదాపు 56.9 లక్షల ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, అందులో 18 లక్షల మందికి పైగా హెల్మెట్ ధరించలేదని తెలిపారు. హెల్మెట్ లేని ప్రయాణం నేరం ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ. 1,200 వరకు జరిమానా విధిస్తారు, మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ అవుతుందన్నారు. 2023 లో, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు 523,382 కేసులు బుక్ అయ్యాయి. .. వేగం థ్రిల్ ఇస్తుంది కానీ అది జీవితాన్ని చంపుతుంది. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లిక్



రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదు. అలా వాహనాలు నడిపినచో రూ.5000 వరకు చలాన్,మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారని పేర్కొన్నారు. వాహనాలు నిర్లక్ష్య%శీ%గా నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. చాలా మంది యువత అతి వేగంతో వాహనాలు నడుపుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ వయసు నుంచే పట్టుదల, కృషి, ఆత్మ విశ్వాసం అలవర్చుకోవాలి అన్నారు . వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐసిఐసిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ట్రాక్స్ సొసైటీ రోడ్ సేఫ్టీ ఎన్జీవో సహకారంతో సుమారు 63 మంది విద్యార్థులకు మరియు వారి తల్లి తండ్రులకు 126 హెల్మెట్స్ ఉచితంగా డిస్ట్రిబ్యూట్ చేసినారు. ఈ కార్యక్రమములో సుమారు 150 మంది విద్యార్థులు, స్కూల్ ప్రిన్సిపాల్ మధు మాథూరు , హెడ్ మాస్టర్,లక్ష్మి ప్రసన్న, అడ్వైసర్ సుబ్బలక్ష్మి గోవిందన్, కో...ఆర్డినేటర్ మేరీ , ఆరాధన జైన్ ( ట్రాక్ స్ సొసైటీ రోడ్ సేఫ్టీ ), సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సి.ఐ. రాజశేఖర్, బేగంపేట్ టిటిఐ పీసీమహమ్మద్ అయాన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ,బిఆర్ఎస్ భువనగిరి ఎంపీ టికెట్లు దాదాపు ఖరారు

## రెండు పార్టీలు బడుగు బలహీన

## వర్గాలకు చెందిన నాయకులకే కేటాయింపు

## భువనగిరి గడ్డపై తీన్మార్ మల్లన్న- గాదరి కిషోర్ కుమార్.వార్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాల నాయకుల మధ్య వార్ జరగబోతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు తెలుస్తుంది ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న సత్తా చాటిన విషయం అందరికీ తెలిసిందే భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ నుంచి అవకాశం ఇస్తే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తుంది అందులో భాగంగా తీన్మార్ మల్లన్న కె అవకాశం ఇచ్చినట్లు తెలుస్తుంది, భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ దాదాపు ఖరారు అయినట్టు పార్టీ వర్గాలు తెలుపుతున్నవి. ముందుగా కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న నియమించినట్లు తెలుస్తుంది.! బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థిపై పావులు కదుపుతూ తీన్మార్ మల్లన్న ఢీకొనాలంటే. వాక్ చతుర్యం తో బడుగు బలహీన వర్గాల మద్దతు కలిగిన సరియైన నేతగా గాదరి కిషోర్ కుమార్ ని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా నియమిస్తున్నట్లు పార్టీ వర్గాలు బలంగా చెబుతున్నరు .! భువనగిరి గడ్డపై తీన్మార్ మల్లన్న- గాదరి కిషోర్ కుమార్ యుద్ధం మొదలు కాబోతోంది.! గెలుపుపై ఎవరి అంచనాలు వారివి.! వీరిద్దరి పేర్లు త్వరలో పార్టీలు ప్రకటిస్తాయని పార్టీ వర్గాలు రాజకీయ విశ్లేషకులు తెలుపుచున్నారు.. వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్

# వ్రాత పరీక్ష లేకుండా ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని వినతి పత్రం

## చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు అందజేసిన ఏఎన్ఎంలు

## ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర నాయకురాలు మధురిమ విజ్ఞప్తిజి

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా :ప్రతినిధి ఫిబ్రవరి 3:రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం,ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణా మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల లు వర్కర్స్ యూనియన్ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర నాయకురాలు గాండ్ల మధురిమ ప్రభుత్వాన్ని కోరారుగ్రామాలు పట్టణాల్లో ప్రజల క్షేమం కోసం తల్లిబిడ్డల ఆరోగ్యంతో పాటు అన్నిరకాల వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్న రెండవ ఏఎన్ఎం యూపిహెచ్ సి కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 6 వేల మంది ఏఎన్ఎం ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు హామీ ఇచ్చారని మధురిమ తెలిపారురెండవ ఏ ఎన్ ఎం లతో పాటు వివిధ రకాల రిక్రూట్మెంట్ అయి గత 17 ఏళ్లుగారాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 6వేల మందిని రెగ్యులర్ చేయాలని కోరుతూ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు లను శనివారం కోరుట్లలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు వర్కర్స్ యూనియన్ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర నాయకురాలు గాండ్ల మధురిమ రమా జ్యోతి సుమలత బాలమనిరాజేశ్వరి సౌజన్య రజిత మధులతలు కలిసి వినతిపత్రం అందజేయగా వారు సానుకూలంగా స్పందించారని మధురిమ తెలిపారుఈసందర్భంగా మధురిమ మాట్లాడుతూ గత ఏడాది జులై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి ఏలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరినట్లు వివరించారు గ్రామాల్లో అంటురోగాలు ఇతర వ్యాధులు ప్రబలితే డాక్టర్లు కాదని



ప్రజలతో మమేకమై ఏఎన్ఎం లు వైద్య సేవలు అందిస్తుంటారని గుర్తు చేశారు కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలను వదిలి సేవలందిస్తేఇతర డిపార్ట్మెంట్ లో పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేసిమమ్మల్ని గత ప్రభుత్వం పట్టించ ుకోకపోవడం శోచనీ యమన్నారు. ఆరోగ్య శాఖలో కీలకంగా పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేసి రాష్ట్రంలోని సుమారు 6 వేల మందికి న్యాయం చేయాలని మధురిమ విజ్ఞప్తి చేశారుపీఆర్సీ బకాయిలు విడుదల చేయాలి 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్10 లక్షల ప్రమాద భీమా ప్రతి ఏడాది యూనిఫామ్ అలవెన్స్ తదితర సమస్యలను పరిష్కరించాలని మధురిమ కోరారు సమస్యలను విన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారని మధురిమ తెలిపారు



# ప్రభుత్వ కార్యలయ సైన్ బోర్డులు ఉర్దూలో వ్రాయించుటకు అంజుమన్ ఇషాత్-ఎ- ఉర్దూ ఆధ్వర్యలో ఎమ్మెల్యే కి వినతి

మెట్ పల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 03:అంజుమన్ ఇషాత్-ఎ-ఉర్దూ మెట్ పల్లి ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ప్రాంతీయ మరియు కోరుట్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యలయ సైన్ బోర్డులు మన రాష్ట్ర రెండోవ అధికార భాష ఉర్దూ లో వ్రాయించ టంతో పాటు ఉర్దూ సంక్షేమము కొరకు అన్ని విధాలుగా సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇషాత్.ఎ. ఉర్దూ అధక్షులు ఎంఎ అజీజ్, కార్యదరి ఖారి మహమూదల్ స్టన్ ఖాస్మి, కోశాధికారి ఎండి ఇబ్రాహీం, ముస్లిం మర్కజ్ ఇస్లామీయ కమీటి పట్టణ అధక్షులు ఎండి ఖుతుబొద్దిన్ పాషా, మిర్జా ఫారూఖ్ అలీబేగ్, అబ్బుల్ రవూఫ్ (మస్జిద్ కమిటి అధక్షులు) ఎండి వహీద్ ఉద్దిన్, అహ్మద్ ఖాన్, సోను తదితరులు పాల్గొన్నారు.



# టాస్ జిల్లా సమన్వయకర్తగా చెట్ పెల్లి స్వప్న

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 3:తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ హైద్రాబాద్ జగిత్యాల జిల్లా సమన్వయ కర్తగా చెట్ పెల్లి స్వప్న నియమితులయ్యారు జగిత్యాల లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలోజీ విభాగాదిపతిగా పనిచేస్తున్న స్వప్నను జగిత్యాల సమన్వయకర్తగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, జోనల్ కోఆర్డినేటర్ విఠల్ నియమిస్తూ శనివారం నియామక పత్రాన్ని అందించారు చెట్ పెల్లి స్వప్న నియామకం పట్ల గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాశ్రీలత వివిధ విభాగాదిపతులు జ్యోతి మశ్రత్ బుతోల్ సమతలతోపాటు కొక్కుల రాజేష్ సుధాకర్ మనోహర్ శశి శ్రీరామ్ విజ్ఞాన్ శమంత్ అభినందించారు



# ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయండి.ఏఐటీయూసీ నాయకులు

మెట్ పల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 03:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, వ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం రోజు మెట్పల్లిలోని లేబర్ ఆఫీసర్ అనిల్ కదం గారికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, భవన నిర్మాణ కార్యదర్శి రామిల్ల రాంబాబు, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం డి ఉస్మాన్ లు సమ్మె నోటీసు ఇచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బందులో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేడు రాయికల్ మండలంలో విద్యుత్ అంతరాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3రాయికల్ మండల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా నేడు అనగా తేది 04-02- 2024 ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వీరాపూర్ 33 కె.వి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా వీరాపూర్ , వడ్డే లింగాపూర్, ఇటిక్యాల, తాట్ల వాయి సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని ఏడిఈ/ ఒపి/ జగిత్యాల్ రూరల్ డి.హరీష్ తెలిపారు.



# జిల్లా స్థాయి లో విద్యార్థుల ప్రతిభ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3జగిత్యాల లలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సాంఘిక శాస్ర ప్రతిభ పాటవ పోటీలలో రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కట్ట వికాస్ జిల్లా స్థాయి లో ద్వితీయ బహుమతి సాధించాడు. మండల స్థాయి లో వాసాల మణిదీప్, మనోస్మిత ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని ప్రధానోపాధ్యురాలు రమణి, సాంఘిక శాస్ర ఉపాధ్యాయులు దాసరి రామస్వామి తెలిపారు.ఈ నెల 10 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి కి కట్ట వికాస్ ఎంపిక అయ్యారు ఈ కార్యక్రమం లో సాంఘిక ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రత%శీ%గపాణి రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, హనుమాన్ రెడ్డి 400మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రామస్వామి, విద్యార్థులు వికాస్, మాణిదీప్, మనోస్మిత, లను మండల పరిషత్ ఉపాధ్యక్షులు యాచామనేని మహేశ్వర్ రావు, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, తాజా మాజీ ఎస్ఎంసీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, భాజపా మండల అధ్యక్షులు అన్నవేణి వేణు,గుర్రం మహేందర్ గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.



# నూతన రోడ్ల నాణ్యతను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ చీఫ్ లిపి సతీష్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3:-( వార్త మిర్రర్) రాష్ట్రంలో నూతన రోడ్ల శాంపిల్స్ సేకరించి నాణ్యత లోపిస్తే వాటిపై చర్యలు తీసుకుంటున్నామని రోడ్డు భవనాల క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ పి. సతీష్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో రాంచంద్రగూడెం నుండి రాజీవ్ చౌక్ వరకు 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్డు ఇంజనీర్లు శాంపిల్స్ సేకరిస్తున్న సందర్భంగా ఆయనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ మునిసిపల్ ఫండ్స్ తో చేపట్టిన పనుల సాంపిల్స్ సేకరిస్తున్న పరీక్షలు నిర్వహిస్తామని నాణ్యత లోపిస్తే రికవరీ, శిక్ష తదితర చర్యలుంటాయాన్ని పునర్నిర్మామానానికి ఆదేశిస్థామ్మన్నారు. ఫ్లైదండ-హుజుర్నగర్ రోడ్డు విషయంలో రికవరీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆయన వెంట సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ దాసు, నేషనల్ హై వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యుగంధర్, డిఇఇ గణేష్, ఏఇ రాంబాబులున్నారు.

# సిర్పంగి స్వామిని పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 3 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల సిపిఎం కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ కావడంతో వలిగొండలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకోవడం జరుగుతుంది.సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిని శనివారం రోజున పరామర్శించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారితో పాటు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై పరిష్కారం చేయాలి

లిఆర్డీఓ చెన్నయ్య మిర్యాలగూడ, ఫిబ్రవరి 3:-( వార్త మిర్రర్) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని స్థానిక ఆర్డీఓ బి. చెన్నయ్య కోరారు. శనివారం స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయములో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మండల తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, సమస్యలపై స్పష్టమైన పరిష్కారం చేయాలని, ప్రభుత్వ భూముల యొక్క సంరక్షణకై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఏఓ పి.రాధ, సమావేశంలో తహశీల్దార్లు ఎన్హరిబాబు, ఎండి జమీరుద్దీన్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.



# చిల్కూర్ బాలాజీ స్వామి వారి ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న గ్రేటర్ హైదరాబాద్ నగర్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 3.... గ్రేటర్ హైదరాబాద్ నగర్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి కుటుంబ సమేతంగా చిల్కూరు బాలాజీ స్వామి వారి ని దర్శించుకున్నారు. అనంతరం శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలందరు బాగుండాలని ఆ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లపుడు ప్రజలందరి పై ఉండాలని ఆ భగవంతుడిని వారు వేడుకున్నారు

## నల్లకుంట ట్రాఫిక్ నూతన ఇన్స్ పెక్టర్ గా డి.రాంబాబు పదవీబాధ్యతలు స్వీకరణ



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 3..... నల్లకుంట ట్రాఫిక్ నూతన ఇన్స్ పెక్టర్ డి.రాంబాబు పదవీబాధ్యతలు స్వీకరించారు. సీసీఎస్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. 2004 బ్యాచ్ కు చెందిన రాంబాబు మహబూబ్ నగర్ సబ్ ఇన్స్ పెక్టర్ గా డ్యూటీలో చేరారు. అక్కడి నుంచి ఆయన డబీపురాలో డిఐగా, సీఐడీలో ఇన్స్ పెక్టర్ గా ఐదు సంవత్సరాల పాటు పనిచేశారు. ఇక్కడ ఇన్స్ పెక్టర్ గా పనిచేసిన నాగరాజు రామ్ గోపాల్ పేట్ ఎస్ హెచ్ ఓ గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఇన్స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహణ కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలుప రాదని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ పులిగిల్లలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 3యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో శనివారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులచే ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా ఆ పాత్రలో ఒదిగిపోయారు.ఒక విద్యార్థిని ఉపాధ్యాయులుగా ఏ విధంగా నియంత్రణలో ఉంచాలో ఈ విధంగా వారికి తెలిసింది. విద్యార్థులు వివిధ అధికారుల పాత్రలో విద్యాశాఖ అధికారిగా ఎమ్మెల్యేగా హెడ్మాస్టర్ గా పలు పాఠ్యాంశాలను వివరిస్తూ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఎమ్మెల్యేగా వ్యవహరించిన కంచి రాంచరణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ పాఠశాలకు అవసరమైన నిధులు సమకూరుస్తామని హామీ ఇవ్వడంతో అందరూ నవ్వులతో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చింతచెట్టు పైనుంచి పడి నాగుల రామకృష్ణయ్య మృతి కెహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

### 5000/-ల ఆర్థిక సహాయం తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ చెతులమీదుగా అందచేత

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 03 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగుల రామకృష్ణయ్య ప్రమాదవశాత్తు చింతచెట్టు పైనుంచి జారిపడి మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి కెహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, పోతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాయతి రాజు, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, ఎరుకల రాములు గౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఖమ్మం పాటి స్వామి గౌడ్, మహేశ్వరం మధుసూదన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరాస్వామి గౌడ్, జోగు స్వామి, వాకిటి సత్తిరెడ్డి, శ్రీరాముల క్రిష్ణహరి,మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, యువజన విభాగం నాయకులు కట్టేకోల నర్సింహా,బోడ చంద్రమౌళి, చామకూర ఉపేందర్, పీసరి సత్తిరెడ్డి, సోలిపురం కృష్ణారెడ్డి, సోలిపురం యాదిరెడ్డి,నాగుల స్వామి, నాగుల అంజయ్య, నాగుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## పూలమాల వేసి నివాళులు అర్పించి పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు చెందిన పాల ఆంజనేయులు అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి పార్దిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు మరియు పాల ఉషయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు మరియు 10వ వార్డుకు చెందిన గండమల్ల శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాలను అందజేసిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, సిలువేరు శేఖర్ ,జిట్ట చంద్రకాంత్ , ఏర్పుల పరమేష్, బొబ్బలి రామ్ రెడ్డి, దేశపాక రాజేష్, కుక్కల మోహన్, పోకల యేసు , గంట శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మనోహర్, దాసరి వెంకటేశం,మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## బిజెపి వార్డు మెంబర్ వెంకన్నని సన్మానించిన బిజెపి పార్టీ గ్రామ శాఖ నాయకులు

ఆత్మకూర్ (ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 03 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో గ్రామ వార్డ్ మెంబర్ గా సేవలు అందించి పదవి విరమణ పొందిన భారతీయ జనతా పార్టీ వార్డ్ మెంబర్ లోడి వెంకన్నని ఘనంగా సన్మానిచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల కతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేశాము పదవి లేకపోయిన ప్రజలకు సేవా చేస్తా అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం,బూత్ అధ్యక్షులు ఎదుళ్ళ మల్లారెడ్డి,లోడి బద్రి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మణికంత్, బిజెపి సీనియర్ నాయకులు ఆనంద్, చంద్రయ్య, శోభన్ బాబు నర్సయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, మల్లయ్య,కుమార్,రాజశేఖర్,సాయిబాబు,గణేష్ శ్రీను నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపనకు విరాళాల సేకరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 03 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి..కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ గౌడ్ 10,116/- రూ,,లు బీ బత్తిని నరేష్ (అగ్రిమాల్ లక్ష్మాపురం) 10,116/- రూ,,లు విరాళంగా రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ యూత్ సభ్యులు మల్ల క్రాంతి,కోరే మహేష్, నాతి వినయ్, పంజాల రాజు,ఎలగందుల సాయి, లోడి మహేష్, ఎండీ యూనుస్,లోడి మణికంత, ప్రదీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కూనూరు గ్రామంలో యూనిటీ ఎంబీఏ విద్యార్థుల సర్వే

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 03 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని స్థానిక రాయగిరి శివారులో గల యూనిటీ ఎంబీఏ విద్యార్థులు శనివారం రోజున వారి విద్యలో భాగంగా కూనూరు గ్రామంలో వినియోగదారుల ప్రవర్తన పరిజ్ఞానము వారి నడవడిక గురించి సర్వేలో ప్రశ్నాపత్నం ద్వారా అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ ఏ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్మెస్ సరిత, ఏ శ్రీనివాస్, ఏవో సునీత, హెచ్ ఓ డి సురేష్ అధ్యాపకులు రాధా సంపత్, భరత్, నికిత, నరేందర్ ఉమా విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికిఎదగాలిఎమ్మెల్యే కుంభం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 03విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్లో పదవ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగి తల్లిదండ్రులకు గురువులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్ స్థాయిని మించి విద్యార్థులకు అన్ని వసతులతో కలిసిన నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ఏకైక లక్ష్యమని అన్నారు. 300 మీటర్ల వరకు సిసి రోడ్డు మంజూరు చేయిస్తానని అన్నారు.పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను కల్పిస్తానని చదువులతోపాటు విద్యార్థులకు ఆటలు కూడా ఎంతో అవసరమని మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేసుకుందామని వారు అన్నారు అనంతరం మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు స్థానిక ఎస్సై డి మహేందర్ లాల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి రాము జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మికాంత్ మాజీ సర్పంచ్ రాచకొండ బచ్చయ్య రమేష్ ఐలయ్య అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ను మరోసారి మోసం చేసిన మోడీ ప్రభుత్వం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్



నల్గొండ వార్తా మిర్రర్:ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లక్షలాది భారతీయ యువకులను మోసం చేసేవిధంగా ఉందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పొడవునా “ఉద్యోగాల సృష్టి” అనే పదాలు పదే పదే ప్రస్తావించిన, వాస్తవంగా ఎన్ని ఉద్యోగా అవకాశాలు కల్పించారో అస్పష్టంగానే ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలతో నిండిపోయాయాని, మంత్రి వాగ్దానాలు కేవలం ఎన్నికల ముందు వాక్చాతుర్యంలా కనిపిస్తున్నాయని అన్నారు.మోడీ ప్రభుత్వం గతంలో ఇలాంటి నెరవేర్చని వాగ్దానాలను ఇచ్చి ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించకుండా మోసం చేసిందన్నారు.అదేవిధంగా2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 125 దేశాలలో భారతదేశానికి 111 ర్యాంక్ ఇచ్చింది. ఇది దేశానికి ‘తీవ్రమైన’ ఆకలి తీవ్రతను సూచిస్తుంది. ఇది గత సంవత్సరం ర్యాంక్ 107 (2022) నుండి పడిపోయింది. అయితే నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఆహారం గురించి ఆందోళనలు తొలగిపోయాయని పేర్కొనడం సరియైంది కాదని అన్నారు .బడ్జెట్ మొత్తం వాస్తవానికి దూరంగా ఉందన్నారు మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి. తెలిపారు



## జగన్నాథ్ పూర్ లో వనదేవత జంగుబాయి కి ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఆదివాసి గ్రామమైన జగన్నాథ్ పూర్ ఆదివాసి పుత్రులు జగన్మాత (వనదేవత జంగుబాయి) దేవీదేవుల జలస్నానానికి బోర్ణ పెల్లి గోదావరి, జగన్నాథ్ పూర్ పెద్ద వాగు కలిసే ప్రదేశంలోకి చేరుకున్నారు. అనంతరం జంగుబాయి వనదేవతకు పూజలు నిర్వహించి జల స్నానం చేయించి, భోజనం చేసి గ్రామానికి తిరిగి ప్రయాణించారు. గ్రామంలోని మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్ద పటేల్ తెలిపారు.



## పదవికి మాత్రమే విరమణ ప్రజాసేవకు కాదు ముద్దసాని కిరణ్ రెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 03సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ అని ప్రజాసేవకు కాదని మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మొగిలిపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గ కాలపరిమితి పూర్తయిన సందర్భంగా డైమండ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మానం సమావేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి వంగపల్లి మత్స్యగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డిని, మాజీ వార్డు మెంబర్లను, మాజీ కో ఆప్షన్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ సర్పంచ్ శశికళ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా కిరణ్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు గ్రామపంచాయతీ లోని ప్రజలకు అనేక సేవలు అందించడంతోపాటు సంక్షేమంలో అభివృద్ధిలో గ్రామపంచాయతీని ముందంజలో నిలుపుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న వార్డు మెంబర్లు అధికారులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గడిచిన ఐదేళ్లలో గ్రామంలో వెలువర్తి చెరువు నుంచి మొగిలిపాక ఊర చెరువు వరకు పైపు లైన్ ద్వారా చెరువు నింపి రైతుల పంట పొలాలకు నీరు అందించామని, గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్,వీధి దీపాలు,మహిళా భవనం,క్రీడా ప్రాంగణం,లైబ్రరీ, పకృతి వనం, బతుకమ్మ ఘాట్, ముత్యాలమ్మ గుడి, మల్లన్న గుడి ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీమనబోయిన నరసింహ యాదవ్ మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్ మైనార్టీ నాయకులు ఎస్ కే సయ్యద్ పాష వార్డు మెంబర్లు డైమండ్ యూత్ సభ్యులు భీమన బోయిన మత్స్యగిరి, బాలు, కోఆప్షన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి లిఎంపీడీవో జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి క్లస్టర్ లోని యాద్గార్ పల్లి, కాలవపల్లి కాలవపల్లి తండా గ్రామపంచాయతీలను ప్రత్యేక అధికారిగా మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి శనివారం సందర్శించి గ్రామాలలో పరిశుద్యం సక్రమంగా నిర్వహించాలని కోరారు. యాదగార్ పల్లి మల్టీ పర్పజ్ వర్కర్స్ కు జీతాలు అందించిన అనంతరం మాట్లాడుతూ పారిశుద్ధ్యం మీద శ్రద్ద వహించాలని గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అదేశించారు. మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాల్వపల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించీ పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని కోరారు. అలాగే వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు పోలియో వాక్సిన్ రోట వాక్సిన్ చిన్నపిల్లలకు ఇచ్చేస్తున్న తీరును పరిశీలించారు. ఎంపిడిఓ జ్యోతిలక్ష్మిని పంచాయతీ సిబ్బంది సన్మానించారు. గ్రామపంచాయతి కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గోన్నారు.



## ఈ నెల5న బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3:-( వార్త మిర్రర్) ఈ నెల 5 సోమవారం ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ పట్టణం నందిపహాడ్ టీఎన్ఆర్ గార్డెన్స్ లో ముఖ్యకార్యకర్తల సమావేశము, మిర్యాలగూడ నియోజక వర్గ సర్పంచ్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు.సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి గారు మరియు రోడ్డు, భవనాల శాఖా మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరావుతున్నారని తెలిపారు. మిర్యాలగూడ నియోజక వర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, టౌన్ వార్డు ఇంచార్జ్ లు, వైస్ ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎఎంసి పాలకవర్గం, పాక్స్ చైర్మన్, డైరెక్టర్ లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ అభిమానులు, మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ మండలం, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల, పట్టణంలోని అన్ని వార్డుల, అన్ని గ్రామాల అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, మహిళా, యువజన, కార్మిక, విద్యార్థి, రైతు విభాగాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయలని కోరారు.

# వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్

## తెలంగాణ రైతు సంఘం నిరసన




మిర్యాలగూడ ,ఫిబ్రవరి:- 3 (వార్త మిర్రర్ ) వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024%--%25 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి రూ. 2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ. 1,17,528.79 కోట్లు మాత్రమే అన్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నదని విమర్శించారు. దేశం బాగుకు పేదలు, యువకులు, మహిళలు, రైతులు మాత్రమే కీలకమని చెప్తూ రైతులకు అనేక లాభాలు, రాయితీలు కల్పించినట్లు బడ్జెట్లో ప్రకటించారన్నారు. సన్న చిన్నకారు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఫసల్భీమా 4 కోట్ల మందికి ఉపయోగపడుతున్నదని ప్రకటించారు. వాస్తవానికి 2.85 కోట్ల మందికి మాత్రమే ఫసల్బీమా క్లైంలు వస్తున్నాయని, అవి కూడా జరిగిన నష్టంలో 25 శాతానికి మించడం లేదన్నారు. కనీస మద్దతు ధరలు రైతులకు లభిస్తున్నట్లు బడ్జెట్లో చెప్పారు. ఇది ముమ్మాటికి రైతులను భ్రమలకు గురిచేసే ప్రకటన మాత్రమే అన్నారు. నానో యూరియా ద్వారా ఎరువుల బ్లాక్ మార్కెట్ ఆగిపోయిందని, నానో డిఏపిని తెస్తామని బడ్జెట్లో చెప్పారని, ఇప్పటికీ దేశానికి అవసరమైన ఎరువులలో 60 శాతం ఎరువులతోపాటు 100 శాతం పొటాష్ను ఇతర దేశాల నుండి దిగుమతులు చేసుకుంటున్నామన్నారని చెప్పారు.. ఒకవైపున ఎరువుల ధరలు పెరిగిపోతుండగా, లక్ష కోట్లు తగ్గించి ఎరువులు అందుబాటులోకి తెచ్చామని కేంద్రం చెప్పడం హాశ్యాస్పదం అన్నారు. ఆహార సబ్సిడీల కొరత, ఉపాధిహామి పథకం కోతతో పాటు వ్యవసాయ ఎగుమతి%-దిగుమతుల వ్యాపారాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ఉపకరణాల ధరలు పెరిగి వ్యవసాయోత్పత్తుల ధరల తగ్గిపోతున్నాయన్నారు. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశించినట్లు 18 శాతం పంట రుణాలు, 22 శాతం దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదన్నారు. బడ్జెట్లో మార్కెట్ జోక్యం పథకం కింద కేటాయింపులే లేవు అన్నారు. దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల నివారణకు బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు చూపలేదని,దేశాన్ని వ్యవసాయ దిగుమతులకు కేంద్రంగా తయారు చేస్తూ, వ్యవసాయోత్పత్తులపై కార్పొరేట్ సంస్థలకు ఆధిపత్యం కలిగే విధంగా నిధులు తగ్గిస్తున్నారన్నారు. గతంలో ఉపసంహరించుకున్న 3 నల్ల చట్టాలను మరో కోణంలో అమలు జరపడాన్ని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. తక్షణమే రుణాల మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, వెంకటరెడ్డి, ఊర్మిల, కోటిరెడ్డి, చౌగాని వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఆదం సృజన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 3... సికింద్రాబాద్ నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధి కోసం అదనంగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర నాయకులు ఆదం సృజన్ కుమార్ శనివారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం సానుకూలంగా స్పందించారని సృజన్ పేర్కొన్నారు.

# ఘనంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం ఉరుమడ్ల ఘనంగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలుశుక్రవారం 02-02-2024 రోజున శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా కోలాటాల ప్రదర్శనతో మహా అన్నదాన కార్యక్రమంతో ఉరుమడ్ల గ్రామ ప్రజల మధ్య శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు యువనాయకులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో జన్మదిన వేడుకలు ఉరుమడ్ల గ్రామంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి గుత్తా అమిత్ రెడ్డి గజమాలతో శాలువాలతో సన్మానించి గుత్తా అభిమానులు, కార్యకర్తలు, మహిళలు, పెద్దలు, గ్రామ ప్రజలు, గుత్త యువసేన నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉరుమడ్ల లోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ మలిదశ ఉద్యమ నేత టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా కలకాలం వారు ఉంటూ ప్రజాసేవలో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి ఈ ప్రాంత ప్రజలకు చేరువగా సేవలు అందిస్తూ మంచి మనసున్న మారాజుగా ముందుకు పోవాలని కోరుకుంటూ, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ పేద విద్యార్థులకు, నిరుపేదలకు, నిరుద్యోగులకు భరోసానందిస్తూ విశేషమైన సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్, సీనియర్ నాయకులు రూపాని యాదయ్య, జన్నపాల శ్రీను, యువజన నాయకులు పాకాల దినేష్, మాజీ ఎంపీటీసీ మర్రి అబ్బయ్య, మాజీ వార్డు సభ్యులు జన్నపాల గోపాల్, ఉయ్యాల నరేష్ రూపానీ లక్ష్మయ్య, నరసింహ, సైదులు ఉయ్యాల నవీన్, బెలిజ దిలీప్, వెంకన్న, మహేష్, ఎల్లయ్య, నవీన్, నరేష్, బోయ స్వామి, యాదయ్య ,పాలకూరి అనంతయ్య,పాండు,మల్లేష్, సాయి, మహేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ డివిజన్ స్థాయి మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశం

దేవరకొండ ఫిబ్రవరి 03 వార్త మిర్రర్ :మాదిగ ఉద్యోగుల సమాఖ్య దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యకమం శుక్రవారం సాయంత్రం దేవరకొండ స్థానిక టీటీడీ కళ్యాణమండపం నందు పులికంటి భాస్కర్ ఎమ్ఈఫ్ డివిజన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్ఈఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వస్కుల సత్యనారయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జాతి భవిష్యత్ కోసం ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కలిసిపనిచేయలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాఎమ్ఈఎఫ్ దేవరకొండ డివిజన్ కమిటి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిని సన్మానించడంజరిగింది.అదేవిధంగనూతనంగా ఎన్నికైనదేవరకొండ టిఎన్జిఓ డివిజన్ కమిటి అధ్యక్షులుగా శ్రీమతి దాసరిరుణదేవినిప్రధాన కార్యదర్శి గా సోమపంగు మధు,ఉపాధ్యక్షురాలు పల్లేటి సరస్వతిని నూతనంగా ఎన్నికైన ఎమ్ఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులికంటి భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన ముడి ఆంజయ్యకు,దేవరకొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు కు గతం లో ఎమ్ఈఎఫ్ జిల్లా,డివిజన్ బాధ్యులైన చాట్ల ఇద్దయ్య,పి.శ్రీరాములు కి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్ఈఎఫ్ సీనియర్ నాయకులు పొట్ట రాములు,నల్ల నర్సింహ, గాదేపాకు జగదీశ్వర్, మద్దిమడుగు క్రాంతి, ఎమ్ఈఎఫ్ నాయకులు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు..



## గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులుగా గెజిటెడ్ అధికారులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3 సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో రాయికల్ మండలంలోని 32 గ్రామాల్లో గెజిటెడ్ అధికారులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.ఇటిక్యాల, సింగరావుపేట్, శ్రీరాంనగర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఆలూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం, కిష్టంపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ తాసిల్దార్ శ్రీ గణేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ సత్కరించారు. కిష్టంపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ తాసిల్దార్ శ్రీ గణేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాజీ సర్పంచ్ జ్ఞాన స్వరూప గోపి స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించారు.

## పాల ఆంజనేయులకు నివాళులర్పించిన:బోడ స్వామి



చిట్యాల వార్తా మిర్రర్ :చిట్యాల మున్సిపాలిటీ లో ఇందిరానగర్ లో పాల ఆంజనేయులు అనారోగ్యంతో శనివారము నాడు మరణించగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ శ్రీనివాస్,జంపాల వెంకన్న,పాల శివ,గంగారపు గణేష్,పాల యాదయ్య, చిత్రగంటి యాదయ్య పాల్గొ నడం జరిగింది.



## బిఎస్పి పార్టీ చండూరు మండల అధ్యక్షులుగా నల్లగంటి మల్లేష్ ఎన్నిక

చండూర్,వార్త మిర్రర్:నల్లగొండ జిల్లా చండూరు మండల బహుజన్ సమాజ్ పార్టీ చండూరు మండల నూతనంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన నల్లగంటి మల్లేష్ ని చండూరు మండల కేంద్రంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు సామ్రాట్ కిరణ్ , నేరెళ్ల ప్రభుదాసు విచ్చేసి సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బహుజనుల సమస్యల పైన బహుజన రాజ్యం కోసం నిరంతరం పనిచేయాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదల కోసం బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందని, రానున్న రోజుల్లో యువత రాజకీయాల్లోకి వచ్చి బహుజన రాజ్యంలో భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బివిఎఫ్ గట్టుపల్ మండల కన్వీనర్ ఏమ ప్రదీప్ ఇరిగి శ్రీకాంత్ .అన్నేపాక శంకర్, కదరి సైదులు, లక్కు వేణు, వావిల్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం

చిట్యాల వార్తా మిర్రర్:వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు రైతు సంఘం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను వారు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా ఎనిమిది కోట్ల మందికి మాత్రమే పథకం పంపిణీ జరుగుతుందని అన్నారు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ పేదలకు ఉపయోగపడే బడ్జెట్ కాదని ఇది పెట్టుబడిదారులకు ఉపయోగపడే బడ్జెట్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ అవిశెట్టి శంకరయ్య,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ ,చిట్యాల మాజీ ఎంపీపీ జోగ్రీగల శ్రీనివాసులు, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు,గునగంటి క్రిష్ణయ్య, జిట్ట స్వామి,ఊడుగు సత్తయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికులకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి పామనగుళ్ళ అచ్చాలు

చిట్యాల వార్తా మిర్రర్:కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులు కేటాయించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ళ అచ్చాలు డిమాండ్ చేశారు. చిట్యాల లోని స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో శనివారం నాడు జరిగిన కల్లుగీత కార్మిక సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కి మరణించిన గాయపడిన గీత కార్మికులకు ఇచ్చే కాడ నిబంధనలు సడలించాలని కోరారు డాక్టర్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ప్రతి కల్లుగీత కార్మికునికి మోటార్ సైకిల్ ఉచితంగా పంపిణీ చేయాలని సేఫ్టీ మొక్కులు అందివ్వాలని డిమాండ్ చేశారు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన ప్రభుత్వ భూముల్లో తాటి ఈత చెట్ల వనాలు పెంచాలని కోరారు. మామిడి హన్మంతు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం మండల నాయకులు గునగంటి క్రిష్ణయ్య, నకిరేకంటి రాములు, ఊడుగు సత్తయ్య,జి, బిక్షపతి, పామనుగుళ్ళ వెంకన్న,మాదగోని దేవయ్య,ముద్దగోని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి లిఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3:- (వార్త మిర్రర్) ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రోటరీ గ్లోబల్ విజార్డ్స్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ సహకారంతో మీనా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మినా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్లచే నిర్వహిస్తున్న వైద్య శిబిరంను పట్టణవాసులు వినియోగించుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ మహమూద్ అలీ మాట్లాడుతూ ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, ఈఎన్టి స్క్రీనింగ్, గైనకాలజిస్ట్ పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, దంత పరీక్షలు, కంటి పరీక్షలు 350 మందికి ప్రముఖ డాక్టర్లు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు షహలా బతుల్, డాక్టర్ సుమ్మయ బతుల్, రోటరీ గ్లోబల్ విజార్డ్ ప్రెసిడెంట్ శ్రీ వర్ధన్ గంట రోటరీ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ శివశంకర్, సురేన్, నంబూరి వెంకటరాజు, ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్స్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాణి, మెగా వైద్య శిబిరం కోఆర్డినేటర్ కరుణాకర్, విభాగాతిపతులు అధ్యాపకులు, మున్సిపల్ కౌన్సిలర్ ఉదయభాస్కర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్రెడ్డిలు పాల్గొన్నారు.



## బలుగూరి గోపయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం మాతృదేవో భవ తరుపున గట్టు రాములు ముత్తమ్మ సహాయం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బల్గురి గోపయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించగా వారి కుటుంబానికి నారాయణపురం గ్రామానికి చెందిన గట్టు రాములు,ముత్తమ్మ మాతృదేవోభవ అనాధ ఆశ్రమం నిర్వాహకులు గట్టు గిరి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు మాజీ ఉప సర్పంచ్ ఉప్పారగొని సంజీవ 50 కేజీల బియ్యాన్ని 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకుల ను అందజేశారు..ఈ కార్యక్రమంలో బలుగురి శివ, ముఖేష్,చిరంజీవి, ధనంజి, సంజీవ తదితరులు పాల్గొన్నారు

# యాసంగి జోరు నారుమళ్లు పోసుకున్న అన్నదాతలు

## వెదజల్లే, డ్రమ్‌సీడర్ పద్ధతుల వైపు రైతుల మొగ్గు

## పొలం పనుల్లో రాయికల్ రైతులు బిజీబిజీ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3

వానకాలంలో పంటలు సమృద్ధిగా పండి ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. అదే ఉత్సాహంతో యాసంగి పనుల్లో నిమగ్నమయ్యారు. నిన్నమొన్నటి వరకు వరికోతలు, పత్తితీత తదితర వ్యవసాయ పనులతో బిజీబిజీగా గడిపిన రైతులు తిరిగి యాసంగి పనులు మొదలుపెట్టారు. ఉమ్మడి మద్దూరు మండలంలోని అన్ని గ్రామా ల్లో ఇప్పటికే యాసంగి సాగు కోసం రైతులు నారుమడులను సిద్ధం చేసుకుని పొలం దున్నకాల్లో నిమగ్నమయ్యారు. దీంతో గ్రామాల్లో ఎక్కడచూసినా యాసంగి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ట్రాక్టర్లకు ఒక్కసారిగా గిరాకీ పెరిగింది. వరి సాగులో రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి సారిస్తున్నారు. చెరువులు, వాగులతోపాటు బోరుబావుల నిండా నీరు ఉండడంతో రైతులు వడివడిగా యాసంగి సాగు పనుల వైపు అడుగులు వేస్తున్నారుపెరగనున్న సాగు విస్తీర్ణంరైతులు వరి పంటపైనే అధికంగా ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం వరికి బదులుగా ఇతర పంటలు వేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచిస్తున్నారు.కూలీల కొరతను అధిగమించేందుకువరి సాగులో రోజురోజుకూ పెరుగుతున్న కూలీల కొరతను అధిగమించేందుకు రైతులు వెదజల్లే పద్ధతితోపాటు డ్రమ్‌సీడర్ సహాయంతో నాట్లు వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకేసారి వరి నాట్లు వస్తుండడంతో రైతులకు కూలీల సమస్య తీవ్రమవుతున్నది. మూడేండ్లుగా ఈ పద్ధతుల్లో వరి సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు సాధించారు. దీనికితోడు కొంతమంది రైతులు వరి నాటు యంత్రాలతో నాట్లు వేస్తుండగా, మరికొంతమంది రైతులు ఇతర రాష్ట్రల నుంచి కూలీలలను తెప్పించి నాట్లు వేయిస్తున్నారు. ఈ ప్రత్యామ్నాయ సాగు విధానం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక లాభాలు పొందే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు



## యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ

వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి(ఫిబ్రవరి 3): యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డైరీ ఆవిష్కరణ శనివారం ఎన్పీడీసీఎల్ సిఎండి వరంగల్ కర్నాటి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కంపెనీ అధ్యక్షులు గాండ్ల ఆంజనేయులు, కార్యదర్శి ఎం ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు కే.ఈశ్వరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ %చీ%.స్వామి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట రాజు, కార్యదర్శి ఎం. ప్రసాద్ కంపినీ నాయకులు కొలగాని రమేష్, గంటా శీనుశర్మ, శివ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా లో ఈనెల 10,11 న జరిగే తెలంగాణ రాష్ట్ర బాలికల కన్వెన్షన్ ను జయప్రదం చేయండి




డిండి ఫిబ్రవరి 03 వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డిండి పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో నల్గొండలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర బాలికల కన్వేక్షన్ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.అనంతరం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థినీలపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని రంగాలలో విద్యార్థులు మహిళలు ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయి అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అంటే మహిళలకు విద్యార్థులకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో స్త్రీలు బయట తిరగలేని పరిస్థితుల్లో ఎన్ని నిర్భయ చట్టాలు వచ్చిన అధికార పార్టీలకు చుట్టాలుగా మారుతున్నాయి తప్ప విద్యార్థులు మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నాయి. 75ఏళ్ళ స్వాతంత్ర భారతంలో మహిళలు ఇప్పటికీ వంటింటి కుందేలుగానే మిగిలిపోతున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు యూనివర్సిటీల సబ్ కమిటీలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 మంది ఈ కన్వెన్షన్ కు హాజరవుతున్నారని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర బాలికల కన్వెన్షన్ కు అఖిలభారత బాలికల కన్వీనర్ దిప్తితాదార్ హాజరవుతున్నారు. ఈ కన్వెన్షన్ లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల లో విద్యార్థిని ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళ వ్యతిరేక చట్టాల పైన బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించడం కోసం నల్లగొండ పట్టణ కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర బాలికల కన్వేక్షన్ కు నల్లగొండ పట్టణం వేదిక కానుందని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర బాలికల కన్వేక్షన్ కు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిండి బాలికల కమిటీ నాయకురాలు దీపిక శ్రావణి అనూష నందిని అనుష నిర్మల రాజేశ్వరి నికిత ప్రవళిక అశ్విని పాల్గొన్నారు.



## బస్సు సౌకర్యం కల్పించాలి బాణాల కవిత నాగరాజ్

## జడ్పిటిసి జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్

నడిగూడెం, ఫిబ్రవరి,03, వార్త మిర్రర్ జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని నడిగూడెం జడ్పిటిసి జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ బాణాల కవిత నాగరాజు అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కోదాడ నుండి వయా నడిగూడెం, నాయకన్ గూడెం మీదుగా ఖమ్మం కు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. మండలంలోని ప్రజలు వైద్య చికిత్సల నిమిత్తం ఖమ్మం వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బస్సు సౌకర్యం లేని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సమావేశంలో కోరారు. మండలంలో అభివృద్ధి పనుల చేపట్టేందుకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు...




## వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయాలనే, నా చిరకాల కోరిక నెరవేరింది

## ఎంవి ఫౌండేషన్ శాంత సిన్హాకి కృతజ్ఞతలు

వైద్య సేవలు అందించడం నాకెంతో ఇష్టం, అయితే ఆ అవకాశం ప్రభుత్వ రంగంలో రావడం నా అదృష్టంగా భావిస్తున్నానుడిఎంహెచ్ఓ, బడ్జెట్ అండ్ ఫైనాన్స్ ఆఫీసర్ అధికారి ఆర్ రవీందర్ చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ అందుకున్న ప్రొద్దుటూరు గ్రామ నివాసి నాని పద్మశంకర్‌పల్లి: ఫిబ్రవరి 03: (వార్త మిర్రర్ న్యూస్): గత ఐదు రోజుల క్రితం, వైద్య ఆరోగ్యశాఖ, రిలీజ్ చేసిన తుది జాబితాలో, జిఎన్ఎం స్టాఫ్ నర్స్ గా, ప్రభుత్వ ఉద్యోగం పొందిన నాని పద్మ, ఈరోజు లాల్ బహదూర్ స్టేడియంలో ము ఖ్యమంత్రి గారి చేతుల మీదుగా, ఎన్నికైన వారికి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా డీఎంహెచ్ఎ ఆర్ రవీందర్ గారి చేతుల మీదుగా శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన నాని పద్మ అపాయింట్మెంట్ లెటర్ అందుకుంది. ఈ సందర్భంగా తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ అత్యంత నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నా బాల్య జీవితం, బాల కార్మికురాలుగా కొనసాగిందని, మాది అత్యంత నిరుపేద కుటుంబమని, మా తల్లిదండ్రులు నిరుపేద రైతు కూలీలని, అతి కష్టం మీద నన్ను మా తమ్ముడిని చదివించారని, మా తల్లి దండ్రుల కృషికి ఫలితం వచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని, ఇది చిన్న ఉద్యోగమైన మా కుటుంబానికి ఎంతో పెద్ద ఉద్యోగం గా భావిస్తున్నామని, అయితే మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ శాంతసిన్హా చొరవతో వారు ఏర్పాటు చేసిన బ్రిడ్జి స్కూల్లో చదువుకొని వారి సహకారంతోనే గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, నాకు స్పోర్ట్స్ కోటాలో ఈ ఉద్యోగం వచ్చిందని, నాకు బాగా కబడ్డీ ఆట నేర్పించి, రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి నాకు స్పోర్ట్స్ కోటాలో సర్టిఫికెట్ రా వడానికి కృషి చేసిన మా గౌలిదొడ్డి గురుకుల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీబాయి కి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలిపింది. నాకు సహకరిస్తూ వచ్చిన కుటుంబసభ్యులకు కృత్షతలు తెలియజేసింది.



## తోటపల్లి గ్రామంలో సర్పంచ్ ని

## ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు విద్యార్థులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు రావు సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ సన్మాన కార్యక్రమానికి సర్పంచ్ విచ్చేసిన సర్పంచ్ కి స్వాగతం పలికారు.అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి సర్పంచ్ ని ఘనంగా శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో సర్పంచ్ పాఠశాలలో ఏ చిన్న సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా చెప్పిన వెంటనే సమస్యలు పరిష్కారం చూపేవారు.అంతే కాకుండా పాఠశాలలో ఏ ప్రోగ్రామ్ నిర్వహించిన తప్పకుండా హాజరయ్యేవారు. వారు కూడా విద్యార్థులను చదివే విధంగా ప్రోత్సహిస్తుండేవారు. సమస్యలు ఎం ఉన్న తమ దృష్టికి తీసుకొని పోతే వెంటనే తమ పని అనుకొనే సత్వరమే పరిష్కరించే గొప్ప మనస్సున్నా సర్పంచ్ ను ని మిస్స్ అవుతున్నాము అన్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బోయిన పల్లి నర్సింగరావు మాట్లాడుతూగతంలో ఎప్పుడు లేని విధంగా ఇప్పుడు మా గ్రామ పాఠశాల సిబ్బంది పాఠశాల విద్యార్థుల పైన మంచి శ్రద్ద చూపిస్తారని,అలాంటిఉపాధ్యాయులు మా గ్రామ విద్యార్థులకు దొరకడం చాలా అదృష్టం అని అన్నారు.అంతేకాకుండా పాఠశాలకు ఎప్పుడూ ఏ విధమైన సహాయ సహకారాలు ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే స్పందిస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నలగోండ నర్సయ్య, ఎంబరి సతీష్,యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నడిగూడెం, ఫిబ్రవరి,03 వార్త మిర్రర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల టీచర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 కాలెండర్ను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ సిహెచ్ . దన విజయలక్ష్మి,అసోసియేషన్ నాయకులు డి .వెంకటేశ్వర్లు, నెహ్రూ, రాంబాబు, ఉపేందర్, నాగ జాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏ. వెంకటేశ్వర్లు, రవికృష్ణ, రజని తదితరులు పాల్గొన్నారు.


## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో

## కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుంది



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 3యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇతాప రాములు మీడియాతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ ను చిత్తుగా ఓడించాలి అని కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 15 స్థానాలు కైవసం చేసుకోబోతుంది అని టిఆర్ఎస్ కి ఒకటి లేదా రెండు సీట్లు వచ్చే అవకాశం ఉందని వారు గుర్తు చేశారు.టిఆర్ఎస్ పార్టీ చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతుందని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు.





## అన్యువల్ స్పోర్ట్స్ మీట్

## 2024లో సత్తా చాటిన శంకర్‌పల్లి పోలీసులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 03: (వార్త మిర్రర్ న్యూస్): గత మూడు రోజులుగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో జరుగుతున్న యానిమల్ స్పోర్ట్స్ మీట్ 2024లో రాజేంద్రనగర్ జోన్ కి చెందిన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ స్టాఫ్ సత్తా చాటారు. మూడు గోల్డ్ పథకాలు సాధించారు. పథకాలు సాధించిన వారిలో సీఐ వినాయక రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, కానిస్టేబుల్ నాగభూషణం ఉన్నారు. పథకాలు సాధించిన వారిని డీసీపీ రేష్మి పెరుమాళ్ అభినందించారు. ఈ ఈవెంట్స్ కి కెప్టెన్ గా డిటెక్టివ్ ఇన్స్ స్పెక్టర్ నాగరాజు వ్యవహరించారు.



## మద్దుట్ల లో మెగా పశువైద్య శిబిరం

వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి(ఫిబ్రవరి 3): పాడి రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ తక్కళ్ల పల్లి మాధవరావు అన్నారు.పీవీ నరసింహరావు తెలంగాణ పశువైద్య కళాశాల కోరుట్ల మరియు జగిత్యాల పశు సంవర్ధక శాఖ సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా మల్యాల మండలంలోని మద్దుట్ల గ్రామంలో ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలని, వెటర్నరీ కళాశాల నుంచి అనేక రకాల వైద్యసేవలు రైతులకు అందిస్తారన్నారు. పశువుల్లో ప్రబలే వివిధ రకాల వ్యాధులు, వాటి నివారణ చర్యలు, నూతన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ ప్రత్యేక పశువైద్య శిబిరంలో పశువైద్య కళాశాల కోరుట్ల వైద్య బృందం మరియు పశు వైద్య విద్యార్థులు గ్రామంలోని పశు వులకు శస్త్ర చికిత్సలు, గర్భకోశ చికిత్సలు, మెడిసిన్ చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల కోరుట్ల అధ్యాపక బృందం, విద్యార్థులు, వైద్యులు శ్రీదేవి, జగన్మోహన్ రెడ్డి, రాజేశ్వరి, అనిత మరియు మండల పశు వైద్యాధికారి రాజ్ కుమార్, సాగర్, మరియు గ్రామ మాజీ సర్పంచ్ కెల్లేటి మల్లమ్మ, కారోబార్ పవన్ రావు, చిట్టెం భూమయ్య మరియు రైతులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి టిక్కెట్ కోసం దరఖాస్తు చేసిన నూకల రమేష్

మందమర్రి ఫిబ్రవరి 3: వార్త మిర్రర్ ప్రతినిధి

చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ సభ్యులు నూకల రమేష్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ గాంధీభవన్ అధికారులకు దరఖాస్తు అందచేశారు.శనివారం హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ నాయకులతో కలిసి దరఖాస్తు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ల ఆశీస్యులుతో పెద్దపల్లి ఎంపీ టికెట్ సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.చెన్నూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశానని గత బిఆరెస్ పదేళ్ల పాలనలో అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టానని ఆయన గుర్తు చేశారు.పార్టీ ఆబివృద్ధి కోసం కష్టపడి పని చేసినవాళ్ళని పార్టీ గుర్తిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కలు ఆనేక సందర్భాలలో స్పష్టం చేశారని అన్నారు.పార్టీ అభివృద్ధి కోసం మొదటి నుండి కష్ట పడ్డ తనను పార్టీ గుర్తించి పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కల నాయకత్వం లో తెలంగాణలో అన్ని పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.




## సైబర్ నేరాలు సీసీటీవీల వినియోగం పై అవగాహన

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 3యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామాలలో పర్యటించారు.సైబర్ మోసాలు క్రిమినల్ అదేవిధంగా సిసిటీవీలో వినియోగంపై ప్రజలకు అవగాహనను కల్పించడానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలు ఆన్లైన్లో ఆటలు ఆడి డబ్బులు పోగొట్టుకోవడం, సీసీ కెమెరాల వినియోగం అవి ఏర్పాటు చేసుకోవడం కలిగే ఉపయోగాల గురించి గ్రామ ప్రజలకు వివరంగా తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరిస్తే వెంటనే 100 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఎస్సై డి మహేందర్ లాల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తొలిసారి కోరుట్ల వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారిని సన్మానించిన పేట భాస్కర్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 3కోరుట్ల నియోజకవర్గ కేంద్రానికి తొలిసారిగా వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు.శనివారం కోరుట్లలో జరిగిన దివంగత మాజీ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు హెల్ప్ లైన్ నెంబర్ ఆవిష్కరణ కు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు,కృష్ణ రావులతో కలిసి మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సన్మానించిన పేట భాస్కర్ పలు అంశాలతో పాటు గత ప్రభుత్వం లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన లబ్దిదారులకు నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే వివేక్ గార్కి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం నాయకులు షాహిద్ మహ్మద్ షేక్, బలవంతుల సురేష్, ఇంద్రాల హరీష్, మాజీ సర్పంచ్ బొల్లే నర్సయ్య, శనిగారపు రాజేష్,జాగర్ల రాజయ్య, సందీప్,మధు తదితరులు పాల్గొన్నారు.



## సంతు సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని సీఎం కోరిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 03 వార్త మిర్రర్::శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని శనివారం నాడు హైదరబాద్ లో సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందచేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్.అనంతరం వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని ఆయన అన్నారు.ఆయన జయంతిని పండుగలా జరుపుకొంటారనీ, గిరిజనులకు దశ–దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారనీ వారు తెలిపారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు అని బాలు నాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం నిధులు పెంచాలని వారిని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు వారు తెలిపారు.



## మృతుడు సుబ్బురు మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మందడి లక్ష్మీ నర్సింహా రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 03 :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన సుబ్బురు మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు.పిఏసిఎస్ చందుపట్ల సంఘములో సభ్యుడైనందున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ వారసులకు రూ.30,000/–రూపాయలను సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి అధ్యక్షులు మందడి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డిచే ఆర్థిక సహాయం అందచేశారు .ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఏలిమినేటి మల్లా రెడ్డి, డైరెక్టర్లు బల్గూరి మధు సుధన్ రెడ్డి, సుబ్బురు మహేందర్ మరియు సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ్మా , నల్లమాస రాములు, గాజరాజు సత్తయ్య, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.



## కారు అద్దాలు పగలగొట్టి రెండు లక్షల రూపాయలు దోచుకెళ్లిన దొంగలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3:– (వార్త మిర్రర్) మిర్యాలగూడ పోలీసులకు సవాలు విసురుతున్నారా అన్నట్లుగా ఉంది దొంగల పని శనివారం కారు అద్దాలు పగలగొట్టి 2 లక్షలు ఎత్తుకెళ్లిన సంఘటన ఇదే తరహా దొంగతనం కేసులో కొద్దిరోజుల క్రితమే వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నాలుగు రోజులు గడవకముందే తిరిగి అదే తరహాలో దొంగతనం జరిగిన తీరు..మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెంలో జరిగింది. టూ టౌన్ పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన గౌరు శ్రీనివాస్ వేములపల్లి మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంకులో రూ 2 లక్షలు డ్రా చేసుకున్నాడు.డబ్బులను కారులో పెట్టుకొని మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెంలో నిలిపి తన స్నేహితుడి ఇంటికి వెళ్లారు.గుర్తుతెలియని దుండగులు డ్రైవర్ వైపు గల అద్దాన్ని పగలగొట్టి కారులోని నగదును ఎత్తుకెళ్లారు.ఐదు నిమిషాల్లో కారు వద్దకు చేరుకున్న బాధితులు చోరీ జరిగిన విషయం గమనించి టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఉన్నతాధికారులకు సమాచారం అందజేయడంతో నల్గొండ నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని సిఐ నరసింహారావు తెలిపారు. సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలించి విచారణ చేపట్టినట్లు సిఐ తెలిపారు. కాగా ఆరు నెలల క్రితం ఇదే తరహాలో దామరచర్ల మండల కేంద్రానికి చెందిన కొందరు తమ భూమిని విక్రయించి రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి సుమారు 5 లక్షలతో తమ కారులో బయలుదేరి వెళ్లి దామరచర్ల గ్రామ సమీపంలోని ఓ రెస్టారెంట్లో భోజనానికి వెళ్లిన సమయంలో ఒంగోలుకు చెందిన ముఠా ఓరి నీ వెంబడించి కారు అద్దాలు పగలగొట్టి నగదు అపహరించుకుపోగా, యాదృచ్ఛికంగా నాలుగు రోజుల క్రితం వాహన తనిఖీలలో ఆ ముఠాలోని సభ్యుడు ఒకరు బైకును దొంగలించుకుని వెళుతూ పట్టుబడ్డాడు. అతని పోలీసులు రిమాండ్కు తరలించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే తిరిగి అలాంటి ఘటన మిర్యాలగూడలో చోటు చేసుకోవడం గమనార్హం.



## ఆత్మకూరు(ఎం)ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పైన అవగాహన

## "నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం ఆధ్వర్యంలో క్యాన్సర్ పైన అవగాహన కార్యక్రమం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 03 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం రోజు అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ఎలాగైనా రావచ్చు పొగ త్రాగడం వలన ఆల్కహాల్ అతిగా తీసుకోవడం వలన ఏదైనా కెమికల్స్ వలన కూడా వంశపారపర్యంగా వస్తుందని క్యాన్సర్లో 100 పైకా రకాలు ఉన్నాయని అన్నారు. ప్యారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ క్యాన్సర్ పేషెంట్లకు ప్రభుత్వం సరైన వైద్యం సరైన టైంలో అందించాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి క్యాన్సర్ కు సంబంధించిన మాత్రలను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మరియమ్మ, సాంబులమ్మ, సిహెచ్ఓ కర్ణాకర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ లాల్ కృష్ణ అద్వానీ జి భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం చేసిన భాజపా నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 03

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు ఉడుగు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ లాల్ కృష్ణ అద్వానీ జి భారతరత్న బిరుదు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చడం జరిగింది. అనంతరం అపార రాజకీయ అనుభవం కలిగి దేశ ప్రజలను ఏకం చేస్తూ రామ మందిరం నిర్మాణం కోసం చేసిన రథయాత్రను చేపట్టి రామ మందిర నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. వారి సేవలుకు గుర్తించి భారత రత్న బిరుద ఇవ్వడంపై భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోగుజ్జల సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు ,దాసోజు భిక్షమయ్య చారి, కాసుల వెంకటేశం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కట్ట కృష్ణ, ఉబ్బు బుచ్చయ్య, చిన్నమెని శివ గౌడ్,పురణ్ సింగ్,దాసరి శివ సాయి, ఎల్లంకి పాండు గౌడ్, ఉడుగు నవీన్, రాజపేట అశోక్ గౌడ్, కొండూరు దుర్గయ్య, పోలోజు భాస్కరాచారి, వనం ధనంజయ, తదితరులు పాల్గొన్నారు..



## శివ స్వాములకు అన్నదానం

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 03

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డు లో ఉన్న శివాలయంలో శివ స్వాములకు ఎన్ఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ యజమానులు జలిగమ నాగరాజు అరుణ దంపతులు సాయి కృష్ణ శివ స్వాములకు అన్నదాన నిర్మించడం జరిగింది. అనంతరం శివాలయంలో పూజలు ఘనంగా చేశారు. శివ స్వాములకు అన్నదానం చేయడం తమ పూర్వజన్మ సుకృతమని అన్నప్రసారం చేయడము తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బండి స్వామి, తోటి రమేష్,వెంకటరమణ, వీరమల్ల దాస్, కారింగు రాములుగౌడ్, శ్రీను, దొరకండ రాజు, జింక వెంకటేశం, శ్రీమన్నారాయణ, సాయి, సదానందం, నరసింహ, దోర్నాల గజేందర్, మధు, విగ్నేష్,శివాలయం అర్చకులు సంతోష్ కుమార్ సేవకురాలు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు..

## ఒక్స్ బోర్డు భూములను రిజిస్ట్రేషన్ చేసిన వారు ఎవరు,రియల్టర్లు, మధ్యావర్తులు ఎవ్వరు సామాజిక కార్యకర్త చెరుకు శివకుమార్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 03



చౌటుప్పల్ మున్సిపల్ పరిదిలో వాక్స్ బోర్డు భూమి అని చెప్పి కొన్ని సర్వే నెంబర్ లను ప్రచారం చెయ్యడం జరిగింది... గత కొన్ని సంవత్సరాలుగా అట్టి సర్వే నెంబర్ లు ఒక్స్ బోర్డు భూములని ప్రాచుర్యం పొందినవి అవి నిజంగానే అభ్యన్తరకర ఒక్స్ బోర్డు భూములు ఐతే అవి రోజు రోజు రిజిస్ట్రేషన్ ఎందుకు అవుతున్నవి.ఇలా ఒక్స్ బోర్డు సర్వే నెంబర్ ఐతే అవి ఎలా రిజిస్ట్రేషన్ అవుతున్నవి. ఒక్స్ బోర్డు భూములను రిజిస్ట్రేషన్ చేసిన వారు ఎవరు,రియల్టర్లు, మధ్యావర్థులు ఎవ్వరు.దీనికి శాశ్వత పరిష్కారం ఏమిటి అన్నారు. సామాజిక కార్యకర్త చెరుకు శివకుమార్ గౌడ్ ను పత్రికా ముఖంగా వివరణ కోరుచున్నాను



## ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 03

బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ ,మతతత్వ ,కార్మిక వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ ) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో సీఐటీయూ పరిశ్రమల యూనియన్ కార్మికులతో యం డి పాషా అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఫిబ్రవరి 16 సమ్మె పోస్టర్ నీ అవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుంది తప్ప పేదలు, కార్మికులు రైతులు, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తుందనికేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలపై ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ,సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం) రైతు సంఘాల అధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యం డి పాషా, మండల కన్వీనర్ అదిమూలం నందీశ్వర్, సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేశం,నాయకులు యాదయ్య,కృష్ణ,శ్రీను,సత్యం,రాఘవ రెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు


కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 3

కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే యువ నాయకురాలు యశాస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా అభిమాని గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదు గంగాధర్,బూర్గుల శ్రీహరి, ఇంద్రాల హరీష్,బద్ది శేఖర్,కొమ్ము శంకర్, ఇంద్రాల అశోక్,పుప్పాల రాజేష్,పెండ్యాల రవి,దానవెని మధు,తోకల నవీన్, కంపెల్లి రాము,కట్కురి శ్రీధర్, కంపెల్లిసంతోష్ ,నక్క రాహుల్,కార్యకర్తలు ,అభిమానులు గణేష్ తదిదరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసిన గడ్డం వంశీ



మందమర్రి ఫిబ్రవరి 3: వార్త మిర్రర్ ప్రతినిధి ఎద్దపల్లి ఎంపీ టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి తనయుడు గడ్డం వంశీ కృష్ణ దరఖాస్తు అందచేశారు.శనివారం హైదరాబాద్ గాంధీభవన్ లోని అధికారులకు దరఖాస్తు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో తమ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు .తన తాత దివంగత వెంకట స్వామి, తండ్రి వివేక్ లు పెద్దపల్లి పార్లమెంటరీ నియోజ కవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఆన్నారు .రానున్న ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.అంతకు ముందు తన తాత వెంకట స్వామి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## 'ధమ్ మసాలా బిర్యానీ' సాంగ్‌కు స్టెప్పులేసిన సితార.. వీడియో వైరల్


టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు , మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'గుంటూరు కారం' . అతడు, ఖలేజా సినిమాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా రావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మొదటిరోజే ఈ సినిమాకు కొంచెం మిక్స్‌డ్ టాక్ రావడంలో కలెక్షన్ల మీద ప్రభావం పడుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. కానీ ఆ అంచనాలను తలకిందులు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోయింది.అయితే ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ధమ్ మసాలా బిర్యానీ' సాంగ్ అయితే మహేష్ అభిమానులతో పాటు మూవీ లవర్స్‌ను ఓ రేంజ్‌లో ఉర్రుతలు ఊగించింది. కాగా ఈ పాటకు తాజాగా మహేష్ గారాల పట్టి సితార స్టెప్పులేసింది. ఊరమాస్ కాస్ట్యూమ్ వేసుకుని సితార వేసిన స్టెప్పులు మాములుగా లేవు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాను ఊపేస్తుంది. ఈ వీడియోకు శ్రీలీల ఫైర్ అంటూ కామెంట్స్ చేసింది. ఇక సితార సినిమా పాటలే కాకుండా కూచిపూడి వంటి క్లాసికల్ డ్యాన్స్‌లు కూడా సితార చేస్తుంటుంది. వీటికి సంబంధించిన వీడియోలు క్షణాల్లోనే వైరల్ అవుతుంటాయి.

## సూపర్ ఏజెంట్లుగా బాలీవుడ్ భామలు అలియా భట్, శార్వరీ వాఘ్




బాలీవుడ్ భామలు అలియా భట్, శార్వరీ వాఘ్ త్వరలో ఓ సినిమాలో కలిసి నటించనున్నారు. ఓ సీనియర్ తార వర్ధమాన నటితో కలిసి తెర పంచుకోనుండడం ఈ సినిమా ఎలా ఉంటుందోననే విషయమై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొన్నది. మహిళా ప్రధాన నేపథ్యమున్న ఈ ప్రాజెక్ట్‌ను యష్‌రాజ్ ఫిలిమ్స్ (వైఆర్ఎఫ్) సంస్థ నిర్మిస్తున్నది. 'ది రైల్వే మెన్' వెబ్ సిరీస్‌తో డైరెక్టర్‌గా అరగేట్రం చేసిన శివ్ రావైల్ దర్శకత్వం వహించనున్నారు. ఈ ఏడాదే ప్రొడక్షన్ ప్రారంభం కానున్న ఈ చిత్రంలో ముద్దుగుమ్మలిద్దరూ సూపర్ ఏజెంట్లుగా కనిపించనున్నారు.చేపట్టిన ప్రాజెక్టులను తనదైన పనితీరుతో రూపొందించడం ద్వారా ఈతరం నాడి తెలిసిన డైరెక్టర్‌గా సినీజనాలు చెప్పుకొంటున్న శివ్ రావైల్ మహిళా నేతృత్వంలో వస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను సైతం అద్భుతంగా మలుస్తాడని చర్చ నడుస్తున్నది. సీనియర్ నటి అలియా భట్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, యువ నటి శార్వరీ వాఘ్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నదని సమాచారం. ఆదిత్య చోప్రాకు చెందిన అనేక చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన శివ్ రావైల్ ఇటీవల 'ది రైల్వే మెన్' వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు.

## ఏప్రిల్ 5న విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్'.. ప్రేక్షకులను అలరించేనా?



విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. పరశు రామ్ దర్శకుడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు-శిరీష్ నిర్మిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ కథానాయిక. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 5న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో విజయ్ దేవరకొండ లుంగీ కట్టుకొని భుజాల మీద గన్నీ బ్యాగ్‌తో పరుగెత్తుతూ కనిపిస్తున్నారు. ఫ్యామిలీ, మాస్ యాక్షన్ అంశాలతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ పాత్ర సరికొత్త పంథాలో ఉంటుందని చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: కేయూ మోహనన్, సంగీతం: గోపీసుందర్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: వాసు వర్మ, రచన-దర్శకత్వం: పరశురామ్ పెట్ల.



## యానిమల్ సీక్వెల్ అప్పుడేనా.. షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందంటే?

'యానిమల్' సీక్వెల్ 2025లోనే రానున్నదా?.. అంటే ఔననే సమాధానమే ఇస్తున్నది బాలీవుడ్ మూవీ బజార్. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'యానిమల్'పై ప్రేక్షకుల నుంచి విభిన్న స్పందన వచ్చింది. సినిమాలోని శృంగారం, క్రూరత్వంపై విమర్శకులు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో 'యానిమల్'కు సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' పేరుతో మరో చిత్రం రాబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించిన విషయం విదితమే. అయితే, ఈ సీక్వెల్ నిర్మాణానికి సంబంధించిన తాజా వార్త ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతున్నది.ఈ ఫిబ్రవరిలోనే సీక్వెల్.. రచన దశకు వెళ్తుందని సందీప్‌రెడ్డి వంగా సన్నిహిత వర్గాలు చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. 'యానిమల్ పార్క్' నిర్మాత భూషణ్ కుమార్ ప్రస్తుతం హీరో ప్రభాస్‌తో 'స్పిరిట్' చిత్రీకరణ పనులను కొద్ది నెలల్లో ప్రారంభించే పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ కారణంగా డైరెక్టర్ సందీప్ ఇచ్చిన ప్లాట్‌లైన్ ఆధారంగా ప్రస్తుతానికి సమయం వృథా కాకుండా సీక్వెల్ స్క్రిప్ట్‌ను డెవలప్ చేసే పనిలో రైటింగ్ టీమ్ నిమగ్నం కానున్నది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038